SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

అంబేద్కర్ ఆయుర్వేద వార్షిక (రిజిస్టర్డ్)
సప్తధాతురసాయనం
రక్తవృద్ధిబలము చేకూర్చు దివ్యమూలికా ఫలరసాయనం
కాలాగునకునెడవాయుంది
250 సకాన్తమ ఆయుర్వేద ఔషధములు లభించును
హెడ్ ఆఫీసు - మారుటేరు, ప.గో. జిల్లా
పరిణామశూలహరి
పరిణామశూలలకు దివ్యౌషధము

30 2127

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 249

కనిరాజ్ యన్.యన్. సేన్ & కంపెనీ
కలకత్తా కెంపేతయారు చేయబడిన ప్రసిద్ధమైన
ఆశోకామృత
స్త్రీలు పిల్లలకు కామకోణసంబంధిత
ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు సోల్ సోలంటు
ఆక్సిట్రేడ్ బిజినెస్
కనిరాజ్ యన్.యన్. సేన్ & కంపెనీ కలకత్తా

విజయవాడ, సోమవారం 13-12-1965 THE ANDHRA PATRIKA MORNING ** 4 పుటలు : 8 పైసలు

నాగార్జునసాగర్ పనిపూర్తి: ప్రధాని ఆశాభావం

ధనాభావం బాధలేకుండా వుంటే ఆలస్యం అయ్యేది కాదని వివరణ

ప్రాజెక్టు: ప్రధాని ఆశ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

నాగార్జునసాగర్ హిల్‌కాలనీ, డిసెంబర్ 12: నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోని శిథిలాలు యదార్థమైన ప్రయోజనాలు పొందేటట్లుగా, ఈ ప్రాజెక్టు సాధ్యమైనంత త్వరిత కాలంలో పూర్తి కాగలదని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆశాభావం వ్యక్తపరిచారు.

విజయవిహార్ అతిథి గృహంలో "విజిటర్స్" పుస్తకంలో ప్రధాన మంత్రి ఈ అభిప్రాయాన్ని వ్రాశారు. ఆయన ఇలా వ్రాశారు: "నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీ నీటిపారుదల ప్రాజెక్టులలో ఒకటి. దాని నిర్మాణం ఇంకా సాగుతోంది. దానిని పూర్తి చేయడంలో చెప్పుకో తగిన జాప్యం జరిగింది. "అన్ని పాయాలు నిరోధించ బడగలవని, త్వరలో ప్రాజెక్టు పూర్తి కాగలదని ఆశిస్తున్నాను, ధైర్యాన్ని కోల్పోకుండా కృషి సాగించవ ప్రభుత్వానికి, ఇంజనీర్లకు, టెక్నీషియన్‌లకు నా అభినందనలు."

ఇంజనీర్ల, కార్మికుల కృషికి శాస్త్రి అభినందనలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) విజయపురి (ఉత్తరం) డిసెంబర్ 12; దేశంలో ప్రస్తుతం ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగవలసిన అవసరం దృష్ట్యా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం రెండు, మూడేళ్ళలో పూర్తి చేసేందుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిర్ణయాన్ని తీసికోవలసిన సమయం ఆసన్నమైందని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యివాళ నాగార్జునసాగర్ వద్ద జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఇంజనీర్లు, టెక్నీషియన్లు, కార్మికులు చేసిన కృషిని ప్రధానమంత్రి ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంలో చేసిన కృషిన్ శ్రీ శాస్త్రి ప్రశంసించి, పనే ప్రణాళికగా ఈ ప్రాజెక్టు పూర్తి కాగలదని ఆశాభావం వెలిబుచ్చారు. అవసరమైన నిధులు, విదేశీ మారక ద్రవ్యం సమకూర్చి ఉన్నట్లయితే ప్రాజెక్టు నిర్మాణం జాప్యం జరిగేదికాదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ఈ ప్రాజెక్టు శీఘ్రంగా పూర్తి చేయడం అవసరమని అయన వర్ణించారు.

పాకిస్తాన్‌తో యుద్ధం గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి గౌరవప్రదమైన శాంతిని తాను ఆకాంక్షిస్తున్నానని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమృద్ధిగా నిధులు కేటాయించబడగలవని ఆశాభావం వ్యక్తపరిచారు.

రాష్ట్ర నీటిపారుదలశాఖామంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ప్రధానమంత్రికి స్వాగతంచెప్పారు.

7 పేజీల్లో తాను నాగార్జునసాగర్ కుబచ్చిన విషయం గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. ప్రధానమంత్రి ఇలా అన్నారు: "ఖర్చుకు ఎదురులేని నిధులు, నిజాయితీగల ప్రయత్నం సమకూర్చినట్లయితే ఈ ప్రాజెక్టు పూర్తి అయిపోగలదని మీ ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన పరిధిలో ఉన్నంతవరకు శాయశక్తులా కృషి చేస్తున్నది. ఈ ప్రాజెక్టులు రెండు, మూడేళ్ళలో పూర్తిచేయడానికి ఏమి చేయాలన్న విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించవలసి ఉంది. వ్యవసాయోత్పత్తి పెంచాలని మనం మాట్లాడుతున్నాము. మనం ఎక్కువపాలం విదేశాలపై ఆధారపడకూడదు.

"నేడు ఆహారమే ప్రధానసమస్య. దేశంలో ఆహారకొరత ఉంది. ఈ కొరతకు తోడు అనావృష్టి పరిస్థితి వచ్చింది. మనం రైతులకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేసినట్లయితే వారు ఉత్పత్తిని పెంచగలరు. రైతులకు నీరు ముఖ్యమైనది. వారికి నీరు యిచ్చినట్లయితే

(మిగతా 3 వ పేజీలో)

విశాఖపట్నంలో ప్రధాని సోమవార కార్యక్రమం రద్దు

విశాఖపట్నం, డిసెంబర్ 12 : ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి రేపు ఉదయం ఇక్కడ రేవులో ఇనుపఖనిజాన్ని నోడలోకి లోడుమతి చేసే ఆధునిక యంత్రానికి ప్రారంభోత్సవం చేసే కార్యక్రమం రద్దు అయింది. ప్రధానమంత్రి సింహాచల దేవాలయం సందర్శన కార్యక్రమం కూడా రద్దు అయింది.

ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి రేపు ఉదయమే ఢిల్లీ వెడతారు. (స్వ. వి)

నాయకులపై ప్రశంసా రచనలు

ప్రధాని మందలింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 12: "బహదూర్‌సాబ్" అన్న శీర్షికలో తమ నాయకత్వాన్ని శ్లాఘిస్తూ 62 పద్యకుసుమాలను ఇక్కడ ఒక కార్యక్రమంలో తనకు సమర్పించినందుకుగాను, కార్యక్రమ నిర్వాహకులను ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మందలించారు.

ఇట్లా పద్యకుసుమాలను సమర్పించే పద్ధతిని తాను గట్టిగా వ్యతిరేకిస్తున్నానని, నాయకుల జీవితకాలంలో వారిని పొగడుతూ గ్రంథాలు ప్రచురించినట్లయితే వారిలో గర్వం [illegible] అవుతుందని ప్రధానమంత్రి అన్నారు.

ఇటి పరిపాటులను క్షమిస్తున్నానని, ఉత్తరభారతంలో ఇలాంటి ప్రచురణలను నిషేధించవలసి, ఆయన స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 56 వ జన్మదినోత్సవ సందర్భంగా ఆయన గౌరవార్థం ప్రచురించబడిన ఒక సంపుటాన్ని ఆవిష్కరిస్తూ ప్రధానమంత్రి ఈ భావాలు వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలు వాయిదా

కామరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 : ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ కార్యవర్గం సభ్యులు, కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులు వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు కార్యదర్శులు, తదితర పదవులలో ఉన్నవారు, వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు ఆ పదవులలోనే ఉండ గలరని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఎ. ఐ. సి. సి. నుంచి బ్లాకు స్థాయి వరకు పార్టీ ఎన్నికలను వాయిదా వేయాలన్న కార్యవర్గం నిర్ణయాన్ని పురస్కరించుకొని కార్యవర్గానికి, ఆఖరుకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవికి కూడా ఇప్పుడు ఎన్నికలు జరుగబోవని అయన చెప్పారు.

ఢిల్లీ-కైరోల మధ్య పెకింగ్ అడ్డుపుల్ల

న్యూఢిల్లీ, డిసెంబరు 12 :

జెట్ విమాన ఇంజన్ల తయారీ విషయంలో అరబ్ రిపబ్లిక్—భారత్‌ల మధ్య సహకారానికి అడ్డు తగలడానికి చైనా యత్నిస్తున్నట్టు దౌత్య వర్గాలద్వారా ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

తన స్వప్రయోజనం కోసం ఈజిప్టియన్ జెట్ విమాన ఇంజన్ల తయారీ కర్మాగారాన్ని ఉపయోగించుకొనేందుకు చైనా కైరోకు అకర్షవంతమైన ప్రతిపాదనలను చేసింది.

మిగ్ ఫైటర్ విమానాల కోసం విని యోగించే ఇంజన్ల తయారీలో అనుభవం కల విమానాల తయారీ నిపుణుల ద్వారా ఉన్నత పరిశోధన కార్యక్రమాలు నిర్వహించే నిమిత్తం అరబ్ రిపబ్లిక్ ఇంజన్ల సమూహాలను కొన్నింటిని చైనా కర్మాగారాలకు పంపేందుకు అయిష్టంగా ఉన్నామని కైరోలోని పెకింగ్ ఉద్యోగులు తెలిపారు.

ప్రస్తుతం భారత్ విమానాల ప్రేములు తయారు చేయడం ద్వారా, కైరో నిపుణులు ఇంజన్ల తయారు చేయడం ద్వారా ప్రస్తుతం ఈ రెండు దేశాల మధ్య సహకారంలో కొనసాగుతున్న భారత్—ఈజిప్టు ప్రాజెక్టును దెబ్బతీసేందుకు చైనా ఈ విధంగా గట్టి ప్రయత్నం చేసింది.

అరబ్ రిపబ్లిక్ ఇంజన్లు హెచ్.ఎఫ్—24 జట్ ఫైటర్ విమానాలు మాచర్ సానిక్‌లుగా రూపొందించే శక్తికలిగి ఉన్నది.

అరబ్ రిపబ్లిక్, భారత్‌కు చెందిన సాంకేతిక బృందాలు ఇటీవలి కైరో, బెంగుళూరులోని విమాన కర్మాగారాలను సందర్శించి భారత్—అరబ్ రిపబ్లిక్ సహకారంతో విమానాల తయారీ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం సత్వరం చేసే విషయం పరిశీలన జరిపారు.

చైనా సహాయానికి కనుక అరబ్ రిపబ్లిక్ అంగీకరించినట్లయితే, భారత్ అరబ్ రిపబ్లిక్ సహకారం దెబ్బతింటుంది. కనుక చైనా సహాయాన్ని కైరో అంగీకరించ లేదని తెలుస్తున్నది.

లండన్ నుంచి అయూబ్ ఖాన్ ప్రయాణం

బుధవారంనాడు జాన్సన్‌తో సంప్రదింపులు

లండన్, డిసెంబర్ 12 బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తో చర్చల అనంతరము పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేటిక్కడ నుంచి న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్ళారు.

మన్ను ఆరేసిన సంప్రదింపుల అనంతరము, బ్రిటిష్, పాకిస్తాన్ అధికారులు తమ చర్చలను గురించి వెల్లడించడానికి నిరాకరించారు.

న్యూయార్క్‌లో సమితి సమావేశంలో కాశ్మీరు సమస్యను గురించి అయూబ్‌ఖాన్ ప్రసంగిస్తారు. బుధవారంనాడు అధ్యక్షుడు జాన్సన్‌ను ఆయన కలుసుకొంటారు. వీరి చర్చలు కాశ్మీరు సమస్యపైనే కేంద్రీకృతం కాగలవని భావించబడుతోంది.

కాశ్మీరు ప్రజలకు స్వయం నిర్ణయ హక్కు ఇవ్వాలన్న తమ వాదానికి మద్దతు ఇవ్వవలసిందిగా అయన సమితి సభ్యులకు విజ్ఞప్తి చేస్తారని అనుకుంటున్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 12—లాహోర్ రంగంలో భాడిన్, డోగ్రాయ్, బుర్కీ, మండోల్, జున్‌వాలా ప్రాంతాలపై పాకిస్తాన్ సైనికులు మోన్న అనుమానాస్పద కాల్పులు జరిపారు.

బుర్కీ ప్రాంతంలో మన సైనికులు జరిపిన ఎదురు కాల్పులలో ఇద్దరు శత్రు సైనికులు చనిపోయారు. డోగ్రాయ్ రంగంలో ఒక శత్రు సైనికుడు చనిపోవడమో, గాయపడడమో జరిగింది.

డిసెంబర్ 15 నాడు 2 నిముల నిశ్శబ్దం

పొట్టి శ్రీరాములుకి శ్రద్ధాంజలి

హైదరాబాద్, డిసెంబరు 12—శ్రీ పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరవధిక నిరాహారదీక్షానంతరం ప్రాణత్యాగంచేసిన రోజు డిసెంబరు 15 వ తేదీ. నాడు ఆయనకు నివాళిగా రాష్ట్రం మొత్తం 11 గంటలకు రెండు నిముషాలు నిశ్శబ్దం పాటించి శ్రద్ధాంజలి ఘటించాలని ప్రభుత్వం ప్రకటించింది.

ప్రాదేశిక సమగ్రత రక్షణకు భారతదేశ కృత నిశ్చయం

రాజమండ్రి సభలో ప్రధాని ప్రకటన: 1 1/2 లక్షల గ్రామాల బంగారం శాస్త్రికి సమర్పణ

(స్వకీయ విలేఖరి) రాజమండ్రి, డిసెంబరు 12 :

భారత ప్రాదేశిక సమగ్రతను విదేశీ దురాక్రమణనుండి పరిరక్షించుకోనేందుకు సకల చర్యలూ తీసుకోనటం జరుగుతుందని, దానికై ప్రజలు ఎటువంటి త్యాగాలకైనా సిద్ధపడాలనీ యిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

2 లక్షల మంది పోగయిన ఈ బహిరంగ సభలో 30 నిముషాలసేపు ప్రసంగిస్తూ మన రక్షణ సమర్థతను పెంపొందించుకునేందుకు ఇది తగిన సమయమని, దీనికై ప్రతివారు కష్టపడి కృషి చేయాలని ప్రధాని అన్నారు.

ప్రధానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణంరాజు, శాసనసభ స్పీకర్ శ్రీ సుబ్బరాజు పుష్పమాలలు వేశారు.

దేశ భద్రతకు ముప్పు ఏర్పడిన తరుణంలో ప్రధాని శాస్త్రి అత్యంత సముచిత నిర్ణయం తీసుకొన్నారని, ప్రజలందరూ ఒకే వ్యక్తిగా సంఘటితమై ప్రధానికి అండగా ఉన్నారని శ్రీ శాస్త్రికి స్వాగతం చెబుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

తూర్పు గోదావరి జిల్లావారు ఏరాళంగా ప్రధానికి 1 లక్ష 50 వేల గ్రాముల బంగారాన్ని బాండ్లలో పెట్టుబడిగా ముఖ్యమంత్రికి ప్రధాని సమర్పించారు. ఇది గాక జాతీయ రక్షణనిధికి సేకరించిన 5 లక్షల రూపాయలనుకూడా ప్రధానికి సమర్పించారు.

రాజమండ్రిలో ప్రధానికి లభించిన అఖండ స్వాగతానికి ముఖ్యమంత్రి తమ హర్షం వెలిబుచ్చారు.

గోదావరిపై రెండవ రైలు రోడ్డు వంతెనను మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి ప్రధానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఈ వంతెన నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని కేంద్రం అందజేయాలని అభ్యర్థించారు.

తాష్కెంటులో పాక్ అధ్యక్షునితో తాము జరిపే చర్చ గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావించి భారత,పాకిస్తాన్ దేశాల మధ్య స్నేహం పద్నవడం పెంపొందాలని పాక్ నాయకులు భావిస్తుంటే మనం ఎంతో సంతోషించగలము దానికై కృషిచేయగలము అయితే ఒకవేపు సమావేశం జరగాలని ప్రతిపాదిస్తూనే మరొక వైపు అతిక్రమణలు జరుపుతున్న పాక్ చిత్తశుద్ధిని శంకించవలసి ఉన్నది అని అన్నారు.

దేశ ప్రజల జీవనప్రమాణం పెంచాలనీ, దేశంలోనిరుద్యోగం రూపుమాపాలని, దారిద్ర్యం నిర్మూలించాలని, నవ సమాజం నిర్మించాలనీ, గత పదిహేను సంవత్సరాలుగా మనం కృషి చేస్తున్నాం. దానివలన కొంతవరకు రక్షణ కృషినికూడ విస్మరించటం జరిగింది అని ప్రధాని పేర్కొన్నారు.

మన రెండు పొరుగు దేశాలతోను సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని పండిత నెహ్రూ విశేష కృషి సలిపారు. అయితే రెండు పొరుగు దేశాలు చైనా పాకిస్తాన్‌లు భారత్‌ను మోసపుచ్చి దురాక్రమణకు పూనుకొన్నాయి. భారత దేశం అభివృద్ధిచెందకుండా చేయాలనే లక్ష్యముతో ఆ రెండు దేశాలు తీవ్ర స్థితిని కల్పిస్తూనే ఉన్నాయి. అయితే దేశ ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకుంటూనే అభివృద్ధి ప్రణాళికలను కొనసాగించి తీరాలి.

భారత్‌పై దురాక్రమణ జరిపితే ఈ దేశములో అల్లకల్లోలం చెలరేగుతుందని పాకిస్తాన్ భ్రమించింది. అయితే జరిగింది అందుకు పూర్తిగా వ్యతిరేకం. అమెరికావుండి సంపాదించుకొన్న ఆధునిక ఆయుధాలతో భారత్‌ను వోడించవచ్చునని భావించిన పాకిస్తాన్‌కు యుద్ధరంగంలో మనవారని వోటమి సంభవించింది. మనదేశంపై బాంబులు వేస్తామని వారి విమానాలు ప్రయత్నించాయి. మన విమానాలు వాటిని పదగొట్టి ఘనజయం సంపాదించుకున్నాయని శ్రీ శాస్త్రి అన్నారు.

మన రక్షణ దళాల వీరోచిత పోరాటాన్ని ప్రధాని ఘనంగా కొనియాడారు.

పోతరాజుకు ప్రధాని ప్రశంస

ఎన్నో శత్రు విమానాలను కూల్చిన హవల్దార్ పోతరాజును ప్రధానితను ప్రసంగంలో ప్రశంసించారు. ఇటువంటి 'రాజు'లు మన రక్షణ దళాలలో అనేకమంది ఉన్నారు. వీరు యుద్ధ రంగంలో విశిష్టమైన ధైర్యసాహసాలను ప్రదర్శించారు. వీరి వీరోచిత కృత్యావళి వలనే ప్రజలలో ఆత్మవిశ్వాసం పెరిగింది అని ప్రధానిచెబుతూ, మనం సదా అప్రమత్తతతోనే ఉండాలి, విశ్రాంతి ప్రస్తుతం పనికిరాదు అని పేర్కొన్నారు.

"యుద్ధంలో కోల్పోయిన ఆయుధాల తిరిగి మనం సమకూర్చుకోవాలి. రైతు, కార్మికుడు వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తిలో తమతమ పాత్రలను చక్కగా నిర్వహించాలి. నాకు ప్రజలలోపూర్తి నమ్మకం

(మిగతా 3 వ పేజీలో)

విల్సన్ అయూబ్ చర్చలు

లండన్, డిసెంబరు 11 : పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, నేటి రాత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్ తన గౌరవార్థం ఇచ్చిన విందు సందర్భంలో బ్రిటిష్ ప్రధానితో విస్తృతమైన చర్చలు జరిపారు.

ఇది నేడు వారిరువురి మధ్య జరిగిన రెండవ సమావేశం. అయితే ఈ చర్చల సారాంశాన్ని గురించి వెల్లడించడానికి బ్రిటిష్, పాకిస్తాన్ అధికారు లిరువురూ వ్యతిరేకించారు.

అయూబ్‌ఖాన్-విల్సన్‌ల నేటి ఉదయం గంటసేపు చర్చలు జరిపారు. అయూబ్‌ఖాన్‌కు పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో, వాణిజ్య మంత్రి శ్రీ గులాంఫరూక్, లండన్‌లో పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అహంకిలాకిలు ఈ చర్చలలో సహకరించారు. శ్రీ విల్సన్‌కు విదేశాంగ మంత్రి శ్రీ స్టీవర్ట్, కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ బాటమ్లీలు సహకరించారు

విల్సన్—అయూబ్ చర్చల అనంతరం శ్రీ స్టీవర్ట్, శ్రీ బాటమ్లీలు రెండు గంటల సేపు చర్చలు జరిపారు.

నాగార్జున సాగర్‌కు 50 కోట్లు సహాయం అవసరం: ప్రధాని శాస్త్రికి శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12 : ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రధానమంత్రికి నాగార్జునసాగర్‌కు రూ. 50 కోట్లు వచ్చే రెండేళ్లలో కేంద్రం సహాయంచేస్తే పని త్వరగా పూర్తి అవుతుందని విన్నవించారు

వారు నాగార్జున సాగర్ గురించి ప్రధాన మంత్రికి ఇంకా ఇలా తెలియజేశారు;

"ఈ ఏడాది మరి రు. 2 కోట్లు ఆర్థిక సహాయం కేంద్రం చేయాలి. వచ్చే ఏడు మరి 12 కోట్ల రూపాయలు, ఆపై రెండేళ్లలో రు 18 కోట్లు సహాయం చేయాలి. ఆ కుటుంబాలపై తలుపులకు రెండు కోటా ఇవ్వాలి.

ఈ విధంగా చేస్తే 1966 జూన్‌కు 5 లక్షల 79 వేల ఎకరాలు, రెండులక్షల యకరాలలో రెండవ పంట వస్తుంది.

1967 లో 8½ లక్షల యకరాలు, ఆరు లక్షల ఎకరాలలో రెండవ పంట వస్తుంది. 1968 లో 11 లక్షల ఎకరాలు, రెండవ పంటలో 11½ లక్షల ఎకరాలు వస్తుంది. 1969 లో 2 లక్షల 50 వేల ఎకరాలు 11½ లక్షలు రెండవ పంట వస్తుంది. అప్పుడు దక్షిణాదిలో ఆహార ధాన్యాల కొరత పూర్తిగా తగ్గుతుంది. 'పోతే గుంటూరు ఛానల్‌కు 60 లక్షల రూపాయలు కేంద్రం అప్పు ఇవ్వాలి. 1967 జూన్‌కు 24 వేల యకరాలు సాగులోకి తెస్తాము కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అప్పు యిచ్చి ఆహార ధాన్యాల చెల్లింపు రూపములో ఈ అప్పు తీర్చుకుంటుందని విన్నాము. ఆ పథకం క్రిందనే దీనికి సహాయం చేయవచ్చును. రు 13 కోట్లు పోపంపాయలు కేంద్రం సహాయం చేస్తే 1968 జూన్‌లో రెండున్నర లక్షల ఎకరాలు సాగుచేస్తాము."

—:o:—

ఉక్కు ఫ్యాక్టరీ స్థలం: త్వరలోనే నిర్ణయం

విశాఖపట్నంలో శాస్త్రి ప్రకటన

విశాఖపట్నం, డిసెంబరు 12 :

ఐదవ ఉక్కుకర్మాగారం విషయంలో కేంద్రం జాగు చేయక నిర్ణయం తీసుకోవగలదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ నేడు యిక్కడి ప్రకటించారు.

స్థలనిర్ణయ విషయం ప్రస్తావించి అయనయింకా ఇలా అన్నారు : "కేంద్రప్రభుత్వం నియమించిన బన సంఘం కొన్ని సిఫార్సులు చేసినప్పుడు వాటికి వ్యతిరేకంగా వ్యవహరించడం అంత సులభం కాదన్నది చేరే చెప్పవక్కరలేదు. ఇంతకంటే నేను ఎక్కువ ఏమీ చెప్పక్కరలేదు అనుకుంటాను. దీనిలోని భావాన్ని మీరే గ్రహించగలరు".

5వ ఉక్కు కర్మాగారం విశాఖపట్నంలో నెలకొల్పనట్లయితే ప్రజలు చాలా నిరాశ పడిపోగలరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన విజ్ఞప్తికి సమాధానం ఇస్తూ శ్రీ శాస్త్రి పై విధంగా చెప్పారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి విశాఖపట్నంలో 5వ ఉక్కు కర్మాగారం నెలకొల్పినట్లయితే అది ఆర్థికంగా లాభసాటి కాగలదని పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించి ప్రధాని శ్రీ శాస్త్రి దేశం మొత్తంమీద పరిశీలించి చూస్తే విశాఖపట్నంలో దీని స్థాపన అర్థికంగా అంత లాభ సాటికాదు" అన్నారు. ప్రధాని బందరు రాజమండ్రినుంచి ఇక్కడకు తీసుకుని వచ్చిన విమానం అనుకున్నదానికన్నా 45వి. అలస్యముగా వచ్చింది.

డాంగే స్వల్ప అస్వస్థత

న్యూఢిల్లీ, డిసెంబరు 12—మితవాద కమ్యూనిస్టు పార్టీ చైర్మెన్ శ్రీ ఎస్. ఏ. డాంగే గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నందువల్ల స్థానిక నర్సింగ్ హోంలో చేరినట్లు ఇవాళ ఆయన స్థితి మెరుగుగా వున్నట్లు, పార్టీ కార్యాలయ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

అమెరికాతో యుద్ధం: చైనా సన్నద్ధత

పెకింగ్, డిసెంబర్ 12 :

అమెరికా కనుక తనపై యుద్ధం రుద్దినట్లయితే, దానిని ఎదుర్కొనేందుకు తాను పూర్తిగా సమాయత్తమై వున్నట్లు చైనా నిన్న ప్రకటించింది.

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ గత గురువారంనాడు చేసిన ప్రసంగంపై పీపుల్స్ డైలీ పత్రిక వ్యాఖ్యానిస్తూ, డిగ్బాయ్‌ని గురించి శ్రీ రస్క్ తమకు గుర్తుచేయ వలసిన పనిలేదన్నది. అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణ ప్రమాదం సంగతి చైనా ప్రజలకు పూర్తిగా తెలుసునని అమెరికా కనుక యుద్ధాన్ని రుద్దినట్లయితే, ప్రతిఘటనకు చైనీయులు పూర్తిగా సన్నద్ధంగా వున్నారని పత్రిక పేర్కొన్నది.

(వియత్నాం విషయంలో చైనాను ఎదుర్కొన వలసి వస్తుందని శ్రీ రస్క్ అన్నారు.)

బొగ్గుధర పెంచాలని విజ్ఞప్తి

ధన్‌బాద్, డిసెంబర్ 12 : బొగ్గు పరిశ్రమ కార్యవర్గం, ప్రభుత్వాన్ని టన్నుకు 60 న్యూపైసలు చొప్పున బొగ్గు ధర పెంచాలని కోరటమా కేంద్రఉక్కు గనుల మంత్రిత్వ శాఖకు ఒక విజ్ఞాపన పత్రం పంపించారు.

మధ్యపయస్కురాలి విరాళం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12 : ఈ వేసవి నాగార్జునసాగర్‌లో ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కారులో వెడ ఉండగా ఒక మధ్య వయస్కు స్త్రీ కారు ఆపి తన రెండున్నర కాసుల బంగారు గొలుసు దేశ రక్షణ నిధికి దానం చేసింది.

మిరియాలపూడెం డివిజన్‌లో పనిచేస్తున్న ఒక అసిస్టెంట్ ఇంజనీరు కూడా ఏరాళం సభలో ఒక ఉంగరాన్ని, మరి ఒక అమ్మాయి గాజులను ప్రధానమంత్రికి దేశరక్షణ నిధి ఇచ్చారు.

మామిడికాలనీలో నివసిస్తున్న నాగార్జునసాగర్ సిబ్బంది భార్యలు ఒక నాటకం ఆడి దేశరక్షణకు 2421 రూపాయలు, 2½ గ్రాముల బంగారాన్ని సేకరించి ప్రధాన మంత్రికి సమర్పించారు.

—:o:—

సింగపూర్, డిసెంబర్ 12 : మధ్య జావాలోని బూజాలాలీ వద్ద జరిగిన పోరాటంలో ఇండోనేసియాతో మధ్య తిలుగుబాటు నాయకులలో ఒకడైన హాజీ కర్బుల్ ఉస్మాన్ సైనిక దళాలు కాల్చి చంపివేసినట్లు జకార్తా రేడియో ప్రకటించింది.



ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి క్రింపటి సోమవారం ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో జరిగిన జాతీయ రక్షణ మండలి సమావేశంలో ప్రసంగించినప్పుడు తీసిన ఫొటో.

రేపల్ల మునిసిపాలిటీ

కొనసాగు

ఈ దిగువ సంతకాలు చేసిన ఉద్యోగులు అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు 21-12-65 తేదీ సాయంత్రము 4.30 గంటల వరకు తీసుకొనబడును.

రేపల్లె మునిసిపాలిటీలోనున్న హరిజన సంక్షేమ కార్యాలయంలో పెర్సనల్ క్లర్క్—1.

జీతభత్యములు గవర్నమెంటువారి స్కేళ్ల ప్రకారము ఇవ్వబడును.

(సం) కె. హనుమంతరావు,
రేపల్లె, 8.12.65 సెక్రటరీ.

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు నోటిఫికేషన్

1966 మార్చిలో జరుగనున్న మెట్రిక్యులేషన్ పరీక్ష 7 మార్చి 1966 తేదీనుండి ప్రారంభమగునని తెలియజేయబడుచున్నది. పదవ పరీక్షకు హాజరగు అభ్యర్థులు తగిన గుర్తింపు పత్రములు దాఖలుచేసి ఆయా పరీక్షా కేంద్రములు చేరి హాజరగుచుండు నుండి హాల్ టిక్కెట్లు పరీక్షలు ప్రారంభ మగుటకు మూడు రోజులముందుగా పొంద వలెను. (బై అర్డరు)

యూనివర్సిటీ ఆఫీసు, తేది 4-12-65 } (సం) పి. వి. శేషగిరి, రిజిస్ట్రార్.

తాడిపత్రి మున్సిపాల్టీ, తాడిపత్రి

టెండరు నోటీసు

తాడిపత్రి మున్సిపాల్టీలోని శాశ్వత మరియు యితర సిబ్బందికి రూ.6000 ల విలువగల యూనిఫారము దుస్తులు సప్లై చేయుటకు, చేనేత, కార్మికుల, చేనేత పరులవల్ల, కాళ్లజోళ్లు, బాస్కట్టులు మరియు కొబ్బరిబాణా మ్యాట్లు చేయుటకు టెండరు నిబంధనలకు లోబడి మున్సిపల్ సెక్రటరి మరియు స్పెషల్ ఆఫీసరుగారి చే 20-12-65 తేదీ సాయంత్రం 4-00 గంటలవరకు సీలు వేసిన టెండర్లు తీసికొనబడును. టెండరు ఫారములు మరియు టెండరు నిబంధనలు రూ. 1-00 మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును.

(సం) పి. నరసారెడ్డి,
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసర్ ఇన్ ఛార్జి.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటి

స్పాట్ అడ్మిషన్ : దిల్ కుషా, హైదరాబాద్.4 పట్టభద్రులు రిజిస్ట్రేషన్ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ యందు నిర్దిష్టపట్టభద్రులుగా తమ పేర్లు రిజిస్టరు చేయించుకొనగోరుచున్న ఆంధ్రప్రదేశ్ నివాసులు లేక ఆంధ్రప్రదేశ్ యందు స్థిరపడిన వ్యవసాయ, వెటరినరీ సైన్సు మరియు హోమ్ సైన్సు పట్టభద్రులందరు 15 రోజుల స్వాంతం అంటించి స్వంత అడ్రసుతో కూడిన కవరు పంపుచూ, రిజిస్ట్రేషన్ ఫారమ్ (వాసి, నిర్దిష్టతేదీలు, వివరములు పొందవచ్చును.

హైదరాబాద్ (ఎ. పి.) } ఎం. శ్రీరాములు, రిజిస్ట్రారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

టెండరు నోటీసు

టెండరు స్పెసిఫికేషన్ నెం: హెచ్ఎస్ 1 అవ 1965—1966

మ్యూరింగ్ టెండింగు ఇంజినీరు, (ట్రాన్స్ మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్, కడప—కడప ఎలెక్ట్రికల్ సబ్ స్టేషనుండి ఒక చెవర్లెట్ పికప్ వాన్ ఖరీదుకు తీసికొనిపోదలచిన వారినుండి సీలువేసిన టెండర్లు కోరుచున్నారు.

అమ్మకమునకు షరతులు మరియు నిబంధనలతో గల స్పెసిఫికేషన్ వివరములు కాపీలు యీ క్రింది సంతకముదారులు ఆఫీసునుండి రు5—10 (అమ్మకము పన్నులోపలి చేర్చి) లాభముగా లేక మనియార్డరుగా చీఫ్ అకౌంటెంటు టి. ఎల్. సి. కడప వారికి చెల్లించి పొంద వచ్చును. మరియు పరుగు టెండరు ఫారములకు దబ్బుపంపినచో, అంగీకరించబడదు. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది 31.12.65 మధ్యాహ్నము 3—00 గంటలు.

జె. కృష్ణాచార్, సూపరింటెండింగ్ ఇంజినీరు. ట్రాన్స్‌మిషన్ లైన్‌కన్‌స్ట్రక్షన్ సర్కిల్, కడప.

తంతి : Tralicon ఫోన్ : 221&225

రు. 40 లక్షల మేరకు చేనేత సరుకు నిల్వ

ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ ఆందోళన

తిరుపతి, డిసెంబరు 12: రు 40 లక్షల విలువగల సరుకు నిల్వఉండిపోవటంవల్ల చేనేత సహకార సంఘాలు, మద్రాస్ క్లీరింగ్ ఉత్పత్తిదార్లు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను ఇటీవల ఇక్కడ జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు కార్యవర్గం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

అమెరికాలోని ఖచ్చితమైన ఆర్డర్లు లేకుండా ఎగుమతిదార్లు సరుకును తీసుకోక పోవడం ఈ పరిస్థితికి కారణంగా ఉన్నట్లు వారు.

"క్లీరింగ్ మద్రాస్" పథకం కొనసాగుతున్నప్పటికీ ఆంధ్రా చేత సహకార సంఘాలకు పీలు అల్పంలో లక్షణం ప్రభుత్వం ఉన్నందుకోసమేనంటే తీవ్రంగా పరిస్థితి ఉన్నట్లు కార్యవర్గం తెలియజేసింది.

ప్రభుత్వం కేంద్ర సంస్థలకి క్లీరింగు సంస్థకు 30 లక్షలు అప్పు ఇస్తామని అనుకున్నట్లయితే అమెరికా, తదితర దేశాల మద్రాస్ క్లీరింగ్ ఎగుమతిపై, ఎప్పటి నష్టాన్ని భరించటానికి అంగీకరించాలనీ, ఉత్పత్తిదార్లకు సహాయం చేయుటకేకాక, అమూల్యమైన విదేశీ విద్యలన్నవి నిలిచి కూడా ఈ సహాయం చేయవలసిన తెలియజేశారు.

సమావేశానికి శ్రీ తాళ్లపాటి వీరయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ప్రగడ కొటయ్య, బి. వీరభద్రరావు, ఆర్. జగన్నాథరావు, డి. రామారావు, కె. జగన్నాథరాజు సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.

అమెరికా తదితర దేశాలలో క్లీరింగ్ మద్రాస్ తరుపున చేత సంస్థలు వ్యాపారాలు కారణాలు పరిశీలించి నిలిపివేసి ఆంధ్రప్రదేశ్ చేనేతగ్గాల రైతులు వాయిదాలు వెంటనే ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని మరొక తీర్మానం ద్వారా కోరారు.

మరియు సహకార అభివృద్ధి నిమిత్తం 1966—67 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం కోటిన్నర రూపాయలు కేటాయించాలని, ప్రభుత్వం ఉత్పత్తిలోని రు 65 లక్షలు 1966—67 లో చేనేత సహకార సంఘాలు అప్పులనిగా తీసుకు మొత్తానికే వాటిని చేనేత కాంగ్రెస్ కోరింది. చేనేత పరిశ్రమకు చేయవలసిన పథకాలలో ప్రభుత్వం కల్పించాలని కూడా చేనేత కాంగ్రెసు కోరింది. పుట్టూరు, విజయవాడ, శ్రీకాకుళంలో సహకార మార్కెటింగ్ సొసైటీలు తీవ్రంగా కొనసాగుతున్నట్లు ఇవ్వాలని కేంద్ర వాణిజ్య మంత్రిత్వాన్ని కోరారు.

—o:o—

భారత్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి ఋణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 : భారత్ ఎదుర్కొంటున్న దేశీయోత్పత్తి ఇబ్బందులతో సతమతమవుతున్న తరుణాన అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి భారత్‌కు కొత్తగా ఋణం పొందాలని చేయగలదని తెలుస్తున్నది.

సీనియర్ అధికారులతో చర్చలు జరిపిన నిమిత్తం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు చెందిన బృందం ఒకటి ఇటీవల న్యూఢిల్లీ సందర్శించింది.

ద్రవ్యోల్బణంతో పోరాడేటందుకుగాను భారత్ ప్రభుత్వం తన ద్రవ్య అర్థిక విధానాలను ఏ విధంగా ఉపయోగిస్తుందో నిపుణులు పరిశీలించారు.

బెంబేలాలు విద్యార్థులకు స్వీకరిస్తున్నారు. ఉ. ఎడ్వర్డ్ ప్రభుత్వ [illegible] విద్యార్థికి మెడల్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి [illegible] రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌కూడా వున్నారు.

ఆడిఫ్ రంగంలో చైనా అతిక్రమణలు

భారత్ నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 : అక్సాయిచిన్‌లోని 20 కిలోమీటర్ల విస్తీర్ణం మేరలో చైనా సేనలు ప్రవేశం, వాస్తవాధీన రేఖను చైనీస్ దళాలు అతిక్రమించి చర్యలు వెంటనే నిలిపివేయ వలసిందిగా చైనా ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరింది.

చేసిన్నడ చైనా రాయబార కార్యాలయానికి భారత ప్రభుత్వం ఒక సందేశం అందజేస్తూ, డిసెంబర్ 2—9వ తేదీల మధ్య అక్సాయ్ చిన్‌లో వాస్తవాధీన రేఖకు 20 కిలోమీటర్ల విస్తీర్ణం మేరలో చైనా సేనలు 11 పర్యాయాలు అతిక్రమించిన సంఘటనలను చైనా ప్రభుత్వం దృష్టికి తెచ్చింది.

చైనా సేనలు కావాలని చేసిన ఈ చర్యలు చర్చల పట్ల భారత ప్రభుత్వం తీవ్ర నిరసన తెలుపుతూ, వీటిని వెంటనే నిలిపివేయాలని చైనా ప్రభుత్వాన్ని కోరింది.

గత కొద్ది రోజులలో 30 మంది చైనా సైనికులు దేప్సాంగ్ వాలీలోని భారత పోలీస్ కేంద్రం సమీపంలో కేంద్రీకరించి ఉన్నారని, వారు తిరిగి వెళ్లకపోతే కాల్పులు సాగిస్తూ, విస్ఫోటక పదార్థాలు చర్యలు సాగిస్తున్నారని ఈ పత్రం పేర్కొన్నది.

—o:o—

పాక్‌చే 116 సార్లు యుద్ధవిరమణ ఉల్లంఘన

మండలికి భారత్ ఫిర్యాదు

మనిల కార్యాలయం, డిసెంబర్ 12: పాకిస్తాన్ యుద్ధ విరమణ ఉల్లంఘించిన 116 సంఘటనలతో కూడిన జాబితాను భద్రతామండలికి భారత్ అందజేసింది.

భారత ప్రతినిధి శ్రీ జ. పార్థసారథి ఒక లేఖ వ్రాస్తూ, ఈ యుద్ధ విరమణ ఉల్లంఘనలు నవంబర్ 30 డిసెంబర్ 4వ తేదీల మధ్య జరిగినట్లు తెలిపారు.

నెల్లూరు తీరంలో వాయుగుండం

కోస్తా జిల్లాలలో భారీ వర్షం పడే సూచన

మద్రాసు, డిసెంబరు 12 : నెల్లూరుకు తూర్పుగా 800 కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో నేడు వాయుగుండం ఏర్పడినదని, ఇక్కడి వాతావరణ పరిశోధకా కేంద్రం వారు ప్రకటించారు.

దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా జిల్లాలో గంటకు 150 వైశ్వ వేగాన ప్రచండ వాయువులు వీయగలవని, భారీ వర్షాలు కురియవచ్చునని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

* * క్రీడారంగం * *

విజ్జీట్రోఫీ క్రికెట్

ప్రతిపాదనిర్వహణకుసంకల్పం

లక్నో, డిసెంబర్ 12 : విజ్జీట్రోఫీ, టెస్ట్ ట్రోఫీ మాదిరిగానే నిలయనగరం మహారాజకుమార్ విజ్జీయు డాక్టర్ విజయ స్మారకార్థం 'విజ్జీట్రోఫీ' పేర్పాటు చేసి ప్రతి ఏడాది దానికి సంబంధించి ప్రోట్ పోటీలను నిర్వహించడానికి సంకల్పించారు. ఇందుకు సంబంధించిన ఒక ప్రతిపాదన గురించి నేడు బొంబాయిలో జరిగే క్రికెట్‌కంట్రోలుబోర్డు సమావేశంలో చర్చిస్తారు.

విజ్జీ స్మారకార్థం క్రికెట్ పోటీలను నిర్వహించడానికి పెక్కు సంస్థలు

భవనాలపై ఖర్చు తగ్గింపు

ప్రధాని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11: రెండు మూడేళ్లపాటు భవనాల నిర్మాణానికి ఖర్చు తగ్గించి, ఇలా కార్యక్రమాలను ఆ సొమ్ముతో వినియోగించాలని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రపతి భవనంలో భారీ విద్యుత్ సంస్థల కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

అయన తన ప్రసంగంలో ఇలా అన్నారు:—

ఇక్కడ వేసిన ప్రతిపెట్టు చాలా ప్రధాన మైనది. అయితే నిర్మాణ శాఖలు తీరలేకపోగా పరిశ్రమలు వృద్ధికావు. అందువల్ల విద్యుత్ అభివృద్ధికి సాగ ప్రధాన స్థానం యిస్తున్నాము. వ్యవసాయానికి విద్యుత్ తోడ్పడుతుంది. బావులలోని నీళ్ళు తోడటానికి గొట్టపు బావులకు కూడ ఉపయోగపడుతుంది. మన దేశంలో విద్యుత్ ఉత్పత్తి పెరిగినాడు ఇక్కడ మన మధ్యనున్నటువంటి మంత్రి డా. కె. ఎల్. రావు ఎంతో పంపిస్తి పొందుతారు. ఇందుకు ఆయన ఎప్పుడూ ఎక్కువదబ్బు అడుగుతూ వుంటారు. అది సమాంతరాన్ని. ఇక్కడ ఉత్పత్తిచేసే సంతులాయం పెట్టిపనులను తయారుకోసుటానికి డా. రావు సిద్ధంగానే వున్నారు.

ఇక్కడ బాగానే భవనాలు కట్టారు. అసలు యిక్కడ ఏసీనా మాటల్లో భవనాలు లేవనుకోండి. 2, 3 యేళ్ళపాటు కట్టడంలోపాడ డబ్బు తగ్గించి పనులూపాడ పెట్టించాలి. సోవియట్ రష్యాలాంటి దేశాలలో అలానే జరుగుతోంది. ఇది నా సూచన మాత్రమే. ఇక్కడ ఖాళీగావున్న స్థలాలపై కేంద్రప్రభుత్వ వైనా పన్నులెత్తించాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్రప్రభుత్వం 4, 5 యేళ్ళ పాటు పన్నులకు ఆటవిడుపు యివ్వాలని కోరారు. ఈ ప్రతిపెట్టు ఫలితాలు పూర్తిగా వచ్చేదాకా యిక్కడ చేయదలచిన పన్నులకూడ ఆపే విషయం ముఖ్యమంత్రి ఆలోచించాలి." అన్నారు.

—o:o—

గృహనిర్మాణ శాఖ పునర్వ్యవస్థీకరణ

కొందరికి ఉద్యోగాలు పోయే సూచన : నందా వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 : కేంద్ర గృహ వసతి, నిర్మాణాల సంత్రిత్వశాఖను విజయవంతంగా పునర్వ్యవస్థీకరించడం వల్లమిగులు సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించవలసి వస్తుందని దేశీయాంగ మంత్రి శ్రీ నందా నేడిక్కడ సూచనప్రాయంగా వెల్లడించారు.

80 లక్షల రూపాయిల వ్యయంతో నిర్మించిన 'ఇంద్రప్రస్థ భవనం' ప్రారంభోత్సవ సభలో శ్రీ నందా ప్రసంగిస్తూ, తొలగించబడిన ఉద్యోగులకు వేరు ఉపాధిని చూపించడం జరుగ గలదని, అందుచేత జాతీయ ప్రయోజనాల దృష్ట్యా వారు ఆందోళన చేయబోరని తాను ఆశిస్తున్నానని అన్నారు.

ప్రభుత్వోద్యోగులు పని సమయంలో ఎక్కువకాలం క్యాన్‌టీన్‌లలోనో, కబుర్లు చెప్పుకొంటూనో, నవలలు చదువుకొంటూనో కాలం వృధా చేస్తున్నారని, అందుచేత, ప్రస్తుతం పెడుతున్న ఖర్చు దృష్ట్యా పీచేత ఎక్కువ పనిచేయించడానికి కారణం కల్పించడం లేదని అయన చెప్పారు.

* * దినఫలం * *

మేషరాశి వ్యవహారాలకు: డిసెంబరు 13 సోమవారం ఉదయం 9—00 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. 14 మంగళవారం తిథిమంచిది. నక్షత్రం మంచిదికాదు. ప్రయాణాలకు: డిసెంబరు 13 సోమవారం ఉదయం 9—00 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం 1—5 గంటల వరకు నక్షత్రం మంచిదికాదు. (సాయుధయోగం మంచిది) తరువాత సిద్ధాయోగం (ధ్వజాక్ష యోగం మంచిదికాదు) 14 మంగళవారం తిథిమంచిది. మధ్యాహ్నం 11—20 గంటలవరకు నక్షత్రం సామాన్యం (రాజదండయోగం సామాన్యం) తరువాత మంచిదికాదు. (భద్రాసుయోగం మంచిది కాదు.) (దుష్ట వ్యయము; దుర్ముహూర్తము గమనించవలెను)

జన్మవలం, డిసెంబరు 13: గ్రహబలం అనుకూలంగా ఉంది. దీనం ఉండనాలో యిల్లు చక్కబెట్టుకోవాలి. అప్పులన్నీ, వృత్తి వ్యాపారాల్లో మీకు ముందు లాభదాయక వస్తువులార్జించే పనులు చూసినచోటనే పని మరియు. ఇవియన్నీ కన్ని వ్యవహారాల చిక్కుల్లో ఉండి పోయిన డబ్బు యిప్పుడు చేతికి రాగల సూచనలు ఉన్నాయి. వ్యాపారంలో కొత్త వారిపాటిని యిదుర్కొనవలసి వస్తుంది. వృత్తిలో మాటన నిష్ఠురాలు తెప్పుకోంటారు. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీల ఆరోగ్యం చేయవచ్చును. కుటుంబ సంతోషం అభివృద్ధి. సాహిత్య కళా రంగాల్లో మాటన గౌరవాన్ని పొందగలరు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

13-12-1965, సోమవారం

(శక సం. 1887 మార్గశిరమాసం 22)

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగానే సరళతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విలువైన వస్తువులు కొంటారు. అశ్వినీ నక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం అనుకూలంగా ఉండదు.

వృషభం

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. స్వల్ప అనారోగ్యం చేస్తుంది. అదనపు ఖర్చులు వస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వ్యాపారంలో నూతనావకాశాలు అభివృద్ధి అవుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప బేధాభిప్రాయాలు రావచ్చును. పునర్వసు నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

మీ చాకచక్యమే వృత్తి వ్యాపారాల్లో అనుకూలతను సాధించగలదు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రయోజనకరమైన సంభాషణలు జరుపుగలరు. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగా ఉంటుంది.

సింహం

వృత్తి వ్యాపారాల్లో ఉదయం వ్యయప్రయాసలకు గురికాగలరు కాని సాయంత్రానికి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఇబ్బంది వస్తుంది. మఘా నక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం అనుకూలంగా ఉండదు.

కన్య

వ్యాపారాల్లో ముఖ్యమైన పనులు ఉదయమే పూర్తి చేయడం మంచిది. ఉద్యోగంలో కొంతమంది గొప్పవ్యక్తులు మీ మీద దుష్ప్రచారం చేయుగల ప్రమాదం ఉంది. హస్త నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వ్యాపారంలో మీఅంచనాలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. రాజకీయ నాయకులకు మంచి సమయం. స్వాతీనక్షత్ర జాతకులు మాత్రం సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

రావలసిన డబ్బు మీద ఆధారపడి భారీ వ్యయాలకు పూనుకోవడం తగదు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగుంటుంది.

ధనుస్సు

ఆరోగ్యం ఉదయం కూడా బాగా ఉండదు కాని సాయంత్రానికి కొంచెం అనుకూలత అభివృద్ధి అవుతుంది. ఉద్యోగంలో మీ మంచి తనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం అనుకూలంగా ఉండదు.

మకరం

వృత్తి వ్యాపారాల్లో అందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడుతాయి. సహకారముతో కూడిన వ్యవహారాల్లో విజయం వస్తుంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగానే నెరవేరుతుంది కాని ఫలితం మాత్రం సంతృప్తికరంగా ఉండదు. కుటుంబ సంతోషం అభివృద్ధి అవుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మీనం

ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడంవలన క్రమకు గురి కాగలరు. ఎవరితోను వాద ప్రతి వాదాలకు దిగడం మంచిదికాదు. పుణ్యకార్యాలు చేస్తారు. ఉత్తర భాద్ర నక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—మహేష్.

బాన్‌కు సొంత అణ్వస్త్రాలు

తాము పట్టుబట్టడం లేదని ఎర్ హార్డ్ ప్రకటన

బాన్, డిసెంబర్ 12 : సొంత అణ్వస్త్రాలు కావాలని పశ్చిమ జర్మనీ పట్టుబట్టడం లేదని, కాని పశ్చిమ ఖండం రక్షణలో మిత్ర రాజ్యాలతో సన్నిహితంగా సహకరించాలని మాత్రం అదివాంఛిస్తున్నదని ఛాన్సలర్ లుడ్విగ్ ఎర్ హార్డ్ నిన్న ప్రకటించారు.

బరోపాలో అధిపత్యం చెలాయించాలని, పశ్చిమ జర్మనీ భావిస్తున్నట్లుగా రష్యా చేసిన ఆరోపణను శ్రీ ఎర్‌హార్డ్ త్రోసిపుచ్చారు.

జర్మనీ తూర్పు సరిహద్దు పొడవునా దాదాపు వేయి రాకెట్లు అమర్చబడి ఉన్నాయని, ఇది తనకు ప్రమాదకరంగా పశ్చిమ జర్మనీ అభిప్రాయ పడుతోందని, అందుచేతనే, సొంత రక్షణ వ్యవస్థ ఉండాలని అది కోరడంలో తప్పేమీలేదని ఆయన అన్నారు.

—:o:—

మధురలో నేపాల్ రాజు

మధుర, డిసెంబరు 12 : నేపాల్ రాజ మహేంద్ర, ఆయన సతీ జీవంతి రత్న నేటి ఉదయం తిరువేంద్రం నుంచి ప్రత్యేక విమానం మీద ఇక్కడకు వచ్చారు. మద్రాసు మంత్రి శ్రీ కక్కన్, వధూర పురపాలక అధ్యక్షులు శ్రీ రామకృష్ణన్ ప్రభుతులు రాజదంపతులకు స్వాగతం చెప్పారు. వారు ఇక్కడ నుంచి రామేశ్వరం వెడతారు.

—:o:—

పంజాబ్‌లో తిరిగి పెక్కుమంది అతివాద కమ్యూనిస్టుల రెసు

చండీఘర్, డిసెంబర్ 12 : హైకోర్టు ఉత్తర్వులు పునస్కరించుకొని మొన్న విడుదల చేయబడిన అతివాద కమ్యూనిస్టులలో పెక్కు మందిని పంజాబ్ ప్రభుత్వం తిరిగి నిన్న అరెస్టు చేసింది.

—:o:—

చికాగో, డిసెంబరు 12 : నిన్న రాత్రి ఇక్కడొక క్లబ్‌లో అగ్ని ప్రమాదం సంభవించి కనీసం 12 మంది మరణించారు. సుమారు 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఒక టపాసుకాయ ఈ అగ్ని ప్రమాదానికి కారణమని, అందు క్లబ్ హాలులో నిండా జనం ఉన్నారు. అగ్ని ప్రమాదం తలెత్తగానే ఒక్కసారి బయటికి పరిగెడుతున్నారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.]
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6; రా॥ 9.

మంగళవారం; డిసెంబరు 14

హైదరాబాద్ -ఎ

(405.5 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 కె. ఆర్. సుబ్రహ్మణ్యం 7.45 రాగ్ చర్చ 8.15 సంకీర్తనం 11.45 పాటశాలకు.

మ. 12 30 కార్మికుల కార్యక్రమము 1 00 వనితావాణి 2 00 సుగం సంగీత్ 2.20 సుబద్ధసంగీత్ 2.30 పాటశాలకు

సా. 5.30 స్థానిక ప్రకటనలు 6.15 ప్రాంతీయవార్తలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 దీక్ష, ధరలు 7.30 సంగీత సమ్మేళన్ 9.30 సంగీత్ సమ్మేళన్ 11.05 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప (265.5 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.30 నుండి రా. 9.30 వరకు

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె.
మ. 11.45 ఎ వరె 12.30 ఎ వరె 2.10 కె. ఆర్. సుబ్రహ్మణ్యం .
సా. 5.30 ఎ వరె 7.15 ఎ వరె 9.30 ఎ వరె 11.05 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 సంగీతశాస్త్రం 7.45 వేణువు. 8.30 కె. ఎస్. వెంకటరామన్.

మ. 11.45 పాటశాలకు 12.05 గానుధ 12.15 వార్తలు— వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 6.05 పురాణకాలక్షేపం 6.15 ప్రాంతీయవార్తలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 దీక్ష 7.30 సంగీత్ సమ్మేళన్ 9.30 సంగీత్ సమ్మేళన్ 11.05 జనగణమన.

మద్రాస్ బి

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 సి. ఎస్. రాజరత్నం 6.45 తుదిస్వాదల్‌గల్ 6.55 అబుల్‌హక్కు 7.00 సంగీతమంజరి 7.15 త. వా. 7.30 సంగీతామృతం 8.15 రూపకం 9.15 చిదంబరం ఎస్., రాజారామన్ 10.15 మెల్లిస్సై 10.30 వివిధభారతిరికార్డు

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 రాజలక్ష్మి, జయలక్ష్మి 1.00 మాదర్‌నిస్సి 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త. వా. 2.10 క్లారినెట్ 2.30 వివిధభారతిరికార్డు.

సా. 4.00 సంగీత్ సమ్మేళన్ 5.00 ప్రకటనలు 5.30 వీణ 6.05 ప్రాంతీయసెయిదిగల్ 6.25 నాటిక 6.45 వ్యవసాయదారులకు 7.15 త. వా. 7.30 సంగీత్‌సమ్మేళన్ 9.15 చిత్రగానం 9.30 సంగీత్ సమ్మేళన్ 11.05 ప్రాంతీయ సెయిదిగల్ 11.10 వీణ 12.00 జనగణమన

మద్రాస్ -ఎ

(211.3 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.35 ఎ వరె 6.45 ఎ వరె 7.15 రవీంద్రసంగీత్ 7.30 ఎ వరె

మ. 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 చిత్రగానం.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 వీణ 7.15 పుస్తకపరిచయము 7.25 శ్రోతల పరిచయము 7.30 గీతమాల 8.00 చిత్రగానం 9.30 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - నోటిఫికేషన్

ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ సబ్ డివిజనల్ కార్యాలయముల ఏర్పాటు విషయమై ప్రకటన

రీజనల్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్, (ఈస్ట్), కర్నూలు వారి కంట్రోలుకు లోబడి ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు మరియు కర్నూలునందున్ను, రీజనల్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్ (వెస్ట్), హైదరాబాదువారి కంట్రోలుకు లోబడి తెలంగాణా ప్రాంతములో హైదరాబాదు, నిజామాబాద్ పరంగల్లునందున్ను ప్రధాన కార్యాలయములో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ వారి సబ్‌డివిజనల్ కార్యాలయములు తెరువబడినవి. పదరు కొత్త కార్యాలయముల యొక్క అధికార ప్రాంతములు ఈ క్రింది విధముగా నుండును.

ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్ (ఈస్ట్), కర్నూలు వారి అధికారము క్రింద

ఎలక్ట్రికల్, ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్ (వెస్ట్) హైదరాబాద్‌వారి అధికారము క్రింద

విశాఖపట్నం,	విజయవాడ	చిత్తూరు	కర్నూలు	హైదరాబాద్	నిజామాబాద్	వరంగల్
కస్టమ్స్ హౌస్, 20/328, హార్బర్‌రోడ్డు, విశాఖపట్నం—1	డోర్ నెం.27-14-17 రాజగోపాలాచారివీధి, గవర్నర్‌పేట, బకింగ్‌హామ్ పేట పోస్ట్, విజయవాడ—2.	డోర్ నెం. 367/2 కన్నమూర్—బెంగుళూరు రోడ్డు, చిత్తూరు.	డోర్ నెం. 40/396, బుధవారపేట, కర్నూలు.	హెచ్ నెం. 3-5-910 హిమయత్ నగర్, హైదరాబాద్—29.	హెచ్ నెం. 10—1—49 నిజామాబాద్.	హెచ్ నెం. 15/290, ఎ. వి. పి. హైస్కూలు సమీపం, మట్వాడా, వరంగల్లు.
1. శ్రీకాకుళం 2. విశాఖపట్నం 3. తూర్పుగోదావరి	1 పశ్చిమ గోదావరి 2 కృష్ణా 3. గుంటూరు

పాక్—భారత సరిహద్దుల్లో సాయుధదళాల మోహరింపు విషయమై ఢిల్లీలో ప్రతిపక్షాల నాయకులతో సంప్రదించేందుకు పనిచేస్తున్న కార్యవర్గి నియమించిన బ్రిగేడియర్ జనరల్ మరాఠియా భారతదేశపు రాష్ట్రపతి జనరల్ జె. ఎన్. చౌధురిని నెల 8 న న్యూఢిల్లీలో కలుసుకున్నప్పటి చిత్రం.

థాయ్‌లెండ్‌లో విప్లవానికి కమ్యూనిస్టులయత్నం

చైనా మద్దతు: రక్షణ మంత్రి వెల్లడి

బాంగ్కాక్, డిసెంబర్ 12:

కమ్యూనిస్టులు ఉత్తర వియత్నాంనుంచి, కిమ్యూనిస్టు చైనా నుంచి కొంతమంది సైనికులను థాయ్‌లెండ్‌కు ఎంపించారని థాయ్ ప్రభుత్వం దగ్గర 'ఖచ్చితమైన ఆధారాలు వున్నాయని జోయి, రక్షణ వ్యవహారాల శాఖామంత్రి జనరల్ ప్రఫాస్ చారుసయితీన్ ఇక్కడ ప్రకటించారు.

వీలయిన వెంటనే, అంటే తొలిఅవకాశం లభించగానే థాయ్‌లెండ్‌లో ప్రవేశించవలసిందిగా, లావోస్ వెళ్లిన కమ్యూనిస్టు సైనికులకు ఉత్తర్వులు జారీఅయినవని ఆయన తెలిపారు.

చౌ ఎన్ లై పథకం అని చెప్పబడుతున్న కమ్యూనిస్టు చైనా పథకాన్ని గురించి జనరల్ ప్రఫాస్ వివరిస్తూ దీనిని గురించి థాయ్ ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని, దీనిని ఎదుర్కొనడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

దళంలోనికి విద్రోహ చర్యలను నిర్వహించడమే ఈపథకంలక్ష్యమనిఆయనఅన్నారు.

థాయ్‌లెండ్‌పై చర్యను తీసుకోగలమని చైనా మూడు నెలల క్రితమే ప్రకటించినదని, అప్పటినుంచి కమ్యూనిస్టుల కార్యకలాపాలు పెచ్చుపెరుగుతున్నాయనిఆయన తెలిపారు.

థాయ్‌లెండ్‌లో కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేయడం, ప్రజలను రహస్య ఉద్యమంలో విరివిగా చేర్చించడం కమ్యూనిస్టుల సంకల్పమని, కమ్యూనిస్టుల స్థావరాలను పూర్తిగా నిర్మూలించి వేయవలసిందిగా అధికారులకు తాము ఉత్తర్వు చేశామని ఆయన అన్నారు.

ఇదిలా ఉండగా మెకాంగ్ నది పొడవునా ముళ్లతీగె కంచెను వేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని థాయ్ ఉపరక్షణ మంత్రి ఎయిర్ చీఫ్ మార్షల్ దాపీ సులాసాప్ చెప్పారు. పెకింగ్ రేడియో, థాయ్‌లెండ్‌లోని కమ్యూనిస్టు రేడియో చేసే ప్రచారాన్ని ప్రతిఘటించడం కోసం 100 కిలోవాట్ల రేడియో కేంద్రాన్ని థాయ్ ప్రభుత్వం నెలకొల్పింది.

రాజమండ్రిలో శాస్త్రికి ఘనస్వాగతం

(1 వ పేజీ తరువాయి)

ఉన్నది ప్రజలలో పన్నెక్కువ అతి ముఖ్యం. అప్పుడే ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకొనగలము అని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

ఆంధ్రలో తనకు అందజేసిన బంగారపు ముత్తం దేశంలో మరే రాష్ట్రములోను అన్నలేదని ఇదే అతి పెద్ద మొత్తమని ప్రధాని తమ ప్రసంగంలో ప్రకటించారు.

ప్రధాని ప్రయాణం చేస్తున్న విమానం రేపిడు గంటకు ఆంధ్యంగా మధ్యాహ్నం 1—40 గంటలకు మధురపూడి విమానాశ్రయంలో దిగింది ప్రధానితోబాటు ఆయన సతీమణి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయన భార్య, కేంద్ర నీటిపారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వచ్చారు. మరొక విమానంలో రాష్ట్రపతి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరావు, మాజీ మంత్రులు శ్రీయుతులు పట్టాభిరామారావు, బక్కిన వెంకటరత్నం డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీ కొవ్వూడి లి గరాజు. రాజ్యసభ్యులు డాక్టర్ సరసం హారావు, ఉభయగోదావరి జిల్లాల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయుతులు కృష్ణంరాజు, బాపినీడు, స్థానిక శాసనసభ్యులు, శ్రీయుతులు పాతుల వీరభద్రరావు, బత్తిన సుబ్బారావు మొదలయినవారు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో ప్రధాని రాకకై చుట్టుపట్ల గ్రామాలనుండి వచ్చిన 10 వేలమంది గ్రామీణులు ఉదయంనుండి కాచుకొని వున్నారు. విమానాశ్రయంనుండి 9 మైళ్ల పొడవునా జిల్లా జడ్జి భవనంవరకు దారి కిరువైపులా వేలాది ప్రజలు గుమిగూడి ప్రధానికి,వారి బృందానికి జేజేలు చెప్పారు. తోరణాలు, జెండాలతో స్వాగత ద్వారాలను ఏర్పాటు చేశారు.

ప్రధాని సరాసరి రాజమండ్రి కాగితపు మిల్లుకు వెళ్లి అక్కడ 9500 గ్రాముల బంగారాన్ని, 11 వేల రూపాయల విరాళాన్ని స్వీకరించారు. ఈ విరాళాలు పోగుచేసి తమకు సమర్పించినందుకు ఆయన మిల్లు కార్మికుల నిర్వాహకవర్గాన్ని అభినందించారు.

అటు తరువాత జడ్జి భవనానికి ప్రధాని పరివారంతో వెళ్లి అక్కడ భోజనం చేశారు. ఆ భవనంలో బంగారం బాండ్లలో ఎక్కువగా పెటుబడి పెట్టిన వారిని ప్రధానికి పరిచయం చేశారు.

గోదావరిజిల్లాలోకల్లా ఎక్కువ బంగారాన్ని సమర్పించిన గ్రామం వేలంగి. సుమారు 10,000 గ్రాముల బంగారాన్ని ఆ గ్రామస్తులు ఇచ్చారు. బాండ్లగా గోదావరిజిల్లా జడ్జి 625 గ్రాముల బంగారాన్ని ఇచ్చారు. జిల్లాలోని స్టేటు బ్యాంకు బ్రాంచీలన్నీ పని వారము అర్ధరాత్రిదాకా, పనిచేసి ఉదయం నుండి వరుసలో నిలిచి ఉన్న ఖాతాదారులకు సేవచేశారు.

ప్రధాని శాస్త్రికి గోదావరి జెల్లా అభివృద్ధి సంఘం తరపున ఒక నివేదిక సమర్పించబడినది. అందులో గోదావరి జెల్లా అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వం సగభాగం, రాష్ట్రప్రభుత్వం మిగతా సగభాగం చెల్లించి గోదావరిమీద ప్రాజెక్టులను పూర్తిచేయాలని ఆ విధంగా ఆహార కొరత పోగొట్టుకోగలమని సూచించారు.

అఖిలభారత షెడ్యూల్డు ప్రాంతాల తరపున శ్రీ కోదండరామయ్య ఒక నివేదిక సమర్పించారు. పట్టణ కాంగ్రెసు సమర్పించిన నివేదికతో రాజమండ్రిలో రైలు రోడ్డు బ్రిడ్జి నిర్మించాలని, వికాఖలో ఉక్కు కర్మాగారం వెంకోల్పాలని, గోదావరి బారేజి నిర్మించాలని, మధురపూడిలో శాశ్వత విమానాశ్రయం ఏర్పాటుచేయాలని కోరారు.

బంగారపు హారం

రుక్మిలక్షిలరొక్కం శాస్త్రికి ఎన్. టి. ఆర్. సమర్పణ

హైదరాబాద్, డిసెంబరు 11: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో రక్షణ నిధి సేకరణ కృషిలో తమకు వచ్చిన బంగారపు ఉంగరాలతోను, బంగారం గొలుసులతోను తయారు చేసిన దండను శ్రీ ఎన్.టి. రామారావు నేడిక్కడ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి సమర్పించారు.

ఈ నిధి సమర్పణ నిమిత్తం శ్రీ రామారావు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ శాస్త్రికి రు. 8 లక్షల చెక్కును కూడా ఆయన సమర్పించారు.

సరిహద్దు ప్రాంతాలు వెళ్లి, జవాన్‌లకు వినోదం కల్పించవలసినదిగా తెలుగు చలన చిత్ర కళాకారులకు ప్రధాని సూచించారు.

ఈ మధ్య తాము ప్రఖ్యాత వ్యక్తిగానే ఉన్నప్పటికీ, సినిమా నటులు ఎప్పుడూ ఎక్కువ ప్రఖ్యాతి గలవారేనని ప్రధాని నవ్వుతూ అన్నారు.

చెప్పుకోతగ్గ మొత్తాన్ని యిచ్చినందుకు ఆయన కళాకారులను అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దక్షిణాదిలో శ్రీ రామారావు ప్రముఖ నటుడే కాకుండా, గొప్ప సంఘ సేవకుడని తెలిపారు. రాయలసీమ కొచ్చిన సమయంలో శ్రీ రామారావు సేకరించిన నిధిని ప్రస్తావించి, అది ఎల్లవేళలా ప్రతివారికీ స్ఫూర్తినిస్తుందన్నారు.

రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజబంధరెడ్డి కూడా మాట్లాడారు.

సోవియట్ మాస్ తీవ్ర అస్వస్థత

సెయింట్‌జేమ్స్‌కు సి ప్రెస్ (ఫ్రాన్స్), డిసెంబరు 11—ప్రఖ్యాత సవలాకారుడు సోవియట్‌మాస్ అనుస్మారక స్థితిలో పడి వున్నట్లు ఆయన స్థితి అందోళనకరంగా వున్నట్లు అతని కార్యదర్శి ప్రకటించారు. ఆయనను ఆసుపత్రికి తీసుకునిపోయి యీ ప్రకటన చేశారు. శ్రీ మాస్ వయస్సు 91 సంవత్సరాలు.

ప్రధాని శాస్త్రి అమెరికా యాత్ర

బహుముఖ ప్రయోజనాలు

— పాటిల్ వివరణ

బొంబాయి, డిసెంబరు 12 : ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అమెరికాలో జరుగనున్న పర్యటన మూలంగా భారతదేశానికి సహాయమే కాక, అగిసంత మన్నన కూడ లభించగలదన్న ఆశాభావాన్ని రైల్వేలమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు వ్యక్తం చేశారు.

"మన ప్రధాన మంత్రి అమెరికా వెళ్లి, మన ప్రజానీకానికి కావలసిన ఆహారం, దేశాభివృద్ధికి కావలసిన ధనం మాత్రమే కాక, అగిసంత మన్నన కూడా పొందివస్తారని నేను విశ్వసిస్తున్నాను." అని శ్రీ పాటిల్ ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో వివరించారు.

అమెరికా నాయకులతో తాము జరిపిన సమాలోచనలను ప్రస్తావించి, భారత్—పాక్ పోరాటం కారణంగా భారత దేశానికి సహాయం చేయడానికి అమెరికా సుముఖంగా లేదన్నభావం పొరపాటని ఆయన చెప్పారు.

అమెరికా అందజేస్తున్న సహాయానికి ఎలాంటి రాజకీయ షరతులు లేవనీ, పి. ఎల్. 480 కార్యక్రమం క్రింద తాము సరఫరా చేసే ఆహార ధాన్యాలు ఆ దేశం నాలుగు ప్రధాన షరతులు విధిస్తున్నదనీ, సహాయం పొందే దేశాలు ఆహారోత్పత్తి విషయంలో స్వయం సమృద్ధిని సాధించాలన్నది వాటిలో ఒకటనీ శ్రీ పాటిల్ వివరించారు.

ఆహారోత్పత్తి విషయంలో భారతదేశం స్వయం పోషకం కాగలుగుతుందన్న నమ్మకం అమెరికాకు కలుగుటంలేదనీ, భవిష్యత్తు సరఫరా చేస్తున్న ప్రమాణంలో 1970 నాటికి ఆహార ధాన్యాలు సరఫరా చేయు బాధ్యత అదేశం భారత్‌కు తెలియజేసిందనీ, తెల్పారు.

పి. ఎల్. 480 క్రింద భారత దేశానికి ఏ నెల కానెల ఆహార ధాన్యాలు సరఫరా అయ్యే ఏర్పాటు అరు మాసాల క్రితమే భారత్—పాక్ పోరాటానికి చాలా కాలం ముందే—జరిగిందని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

కేంద్ర పథకాలలో రాష్ట్రాలకు 750కోట్ల హెచ్చువాటా

ఫైనాన్స్ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: నాలుగవ ఫైనాన్స్ కమిషన్ రూపొందించిన పథకం ప్రకారం నాల్గవ ప్రణాళిక కాలంలో రాష్ట్రాలకు అదనంగా 750 కోట్ల రూపాయలు క్రింద పన్నులలో వాటా లభించగలదని తెలుస్తున్నది.

కేంద్ర ఎక్సైజ, 'ప్రత్యేక ప్రాధాన్యంగల వస్తువులపై' అదనపు ఎక్సైజ, స్టేటు డ్యూటీల విషయంలో ఫైనాన్స్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయటానికై, ఉద్దేశించబడిన మూడు బిల్లులను రాజ్యసభలో, నేడు ప్రవేశపెడుతూ, సైనిక వ్యవహారాల శాఖామంత్రి శ్రీ బి. ఆర్. భగత్ వెల్లడించారు.

ఆంధ్రనుంచి ఆహార ధాన్యాల ఎగుమతి

తప్పదని ప్రధాని ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 11—దేశ అవసరాల దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ తన ఆహార ధాన్యాలలో కొంత భాగాన్ని ఇతర రాష్ట్రాలకివ్వాలని ప్రధాని మంత్రి నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రలోని కొన్ని ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయని అంగీకరిస్తున్నాను. కాని అదే ఇతర రాష్ట్రాలలో పోలిస్తే, ఆంధ్ర నేడు కూడా మంచి స్థితిలో ఉన్నదన్నారు.

ఆంధ్ర నాయకులు నిరాశను చెందరాదనీ, టంటూ నేటి పరిస్థితులలో ప్రతి రాష్ట్రమూ దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సహకరించాలనీ, ఎవరికి వారు త్యాగాలు చేయాలనీ ప్రధాని అన్నారు.

నాగార్జున సాగర్

(1 వ పేజీ తరువాయి)

ఉన్నతి, రెట్టింపు చేయగలరు.

"దేశంలోని పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టుకు అధికప్రాధాన్యం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మొదటి దశలో అది 20 లక్షల ఎకరాలకు నీటి సరఫరా చేస్తుందని డాక్టర్ రావు నాతో చెప్పారు. రెండవ దశలో మరొక పదిలక్షల ఎకరాలకు నీరు సరఫరా చేస్తుందని చెప్పారు. కావున ఈ ప్రాజెక్టును పూర్తి చేసుకోవలసిన ప్రాముఖ్యాన్ని మనం అవగాహన చేసుకోగలము. కావున ఈ ప్రాజెక్టును 4 వ ప్రణాళికాకాలంలో పూర్తి చేయాలని నేను సూచిస్తున్నాను. కార్మికులందర్ని ఎక్కువ పని జరుగుతుండడం నాకు ఆనందంగా ఉంది.

"ఈ ప్రాజెక్టు నిర్మాణంలో 30 నుంచి 40 వేలమంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ మహత్తర కృషిలో నిమగ్నులైన ఇంజనీర్లు, టెక్నీషియన్లు, కార్మికులను నేను, అభినందిస్తున్నాను. (హర్షధ్వానాలు) ఈ గురుతర బాధ్యతను నిర్వహిస్తున్న వేలాది కార్మికులకు నా అభినందనలు.

దేశం విషమపరిస్థితిలో పయనిస్తున్నదని ప్రధానమంత్రి పేర్కొంటూ ఇలా అన్నారు: "క్లిష్ట పరిస్థితిని ప్రస్తుతం అధిగమించాము. మాతృదేశానికి గౌరవ ప్రదంగాక్లిష్ట పరిస్థితిని అధిగమించాము. (హర్షధ్వానాలు) మన సాయుధదళాలు అద్వితీయమైన విజయాన్ని సాధించాయి. ప్రస్తుతం యుద్ధ నిరసన ఊపులో ఉంది.

"భారతకు, పాకిస్తాన్‌కు మధ్య ఇప్పుడు పోరాటం లేదు. పాకిస్తాన్ ఎత్తుగడఏమిటో మనకు తెలియదు. పాకిస్తాన్ శాంతిని కోరినట్లయితే దానిని పాటించగలము. పోరాటం కొనసాగించాలని మనం కోరడం లేదు. గౌరవ ప్రతిష్ఠలతో కూడిన శాంతిని మనం అభిలషిస్తున్నాము.మన మాతృదేశసమగ్రత,సార్వభౌమత్వ ప్రతిపత్తితో ఇతర దేశాల జోక్యాన్ని సహించబోము. ఈ ప్రాంతంలోనివసించే ప్రజలు దేశంలోని ఇతర ప్రాంతాలవారితోపాటు, ఒక వ్యక్తిగా నిలిచి ఎట్టి సవాలునైనా ఎదుర్కొంటారని ఆనందంతో నాకెట్టి సందేహమూ లేదు. (హర్షధ్వానాలు)

"పిరుల రక్షణ నిధికి ఉదారంగా విరాళాలు యిచ్చినందుకు, బంగారం బాండ్లలో పెట్టుబడి పెట్టినందుకు నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను."

15 వందల మంది కార్మికులు జాతీయ పొదుపుపథకంలో సభ్యత్వం కోసం పెట్టుకొన్న దరఖాస్తులను ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి చీఫ్ ఇంజనీర్లు శ్రీ రంగనాథస్వామి శ్రీ వాసిరెడ్డిసూర్యనారాయణగారలకు అందజేశారు. ఈ పథకం కింద కార్మికుల జీతాలనుంచి 13 వేల రూపాయిలు తగ్గించి ఇస్తారు. "జై హిందీ" "జై జవాన్" "జై కిసాన్" అని జనసందోహం నినాదాలు చేస్తుండగా ప్రధానమంత్రి ప్రసంగం ముగించారు. ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో కలసి రాజమండ్రి వెళ్లారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాగార్జునసాగర్ పద్ద ప్రధానమంత్రికి స్వాగతం చెబుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సరిగ్గా నిధులు సమకూర్చినట్లయితే కృష్ణానది కింద 20 లక్షల ఎకరాలకు నీటి సరఫరా చేయగలదని రైతులను సంతోషపరుస్తుందని పేర్కొన్నారు. స్వర్గీయ నెహ్రూ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన ఇప్పటికి 10 ఏండ్లు అయింది. ఈ ప్రాజెక్టు ఫలితాలు ఒక్క ఆంధ్రకేగాక, యావత్ దేశానికి లాభదాయకమని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రజలకు ఆహారం, బట్ట, వసతి కలుగజేయాలని ముఖ్యమంత్రి వివరించారు. యావత్తు జాతి ఒక్క వ్యక్తిగా నిలబడితే పాకిస్తాన్ గాని, చైనా గాని భారతదేశంపై దాడి చేయజాలవని ముఖ్యమంత్రి ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

దేశరక్షణ నిధికి విరివిగా విరాళాలు యివ్వాలని, బంగారం బాండ్లలో పెట్టుబడి పెట్టాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

చిన్న పొదుపుశాఖామంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య కార్మికులు పొదుపు చేసిన లక్ష 10 వేల రూపాయలను సమర్పించారు. కార్మికులు దేశరక్షణనిధికియిచ్చిన విరాళాలను శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రధానమంత్రికి సమర్పించారు. నాగార్జునసాగర్ మహిళా సమాజం వారు 2421 రూపాయిలు రక్షణ నిధికి విరాళమిచ్చారు. బంగారం బాండ్లలో 23 గ్రాములు పెట్టుబడి పెట్టారు.

ప్రధానమంత్రికి ఘనస్వాగతం

విజయపురి (ఉత్తరం) డిసెంబర్ 12: ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఆయన సతీమణి శ్రీమతి లలిత శాస్త్రిగారలు ప్రత్యేక విమానంలో యిదాళ ఉదయం నాగార్జునసాగర్‌కు రాగానే వారికి ప్రజలు ఘన స్వాగతం ఇచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ఆయన సతీమణి శ్రీమతి రాజమన్మ, కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్ రావుగారలు ప్రధానమంత్రి వెంట వచ్చారు. విమానం ఆగుకున్న దగ్గరకు పే 45 నిముషాలు ఆలస్యంగా, 8.25 గంటలకు ఇక్కడకు వచ్చింది.

రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పంచాయితీరాజు శాఖామంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, పురపాలక శాఖామంత్రి శ్రీ ఎన్. సంజీవయ్య, న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. జి రాజు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డిగారలు ప్రధానమంత్రిని సన్మానాలతో ఆహ్వానించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కాసువెంగళ రెడ్డి, గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాయపాటి సాంబశివరావు, గుంటూరుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేదూరి నాగేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శాసనమండలి సభ్యులు శ్రీ వేమిగళ్ల సత్యనారాయణ, నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి, నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ జి. నారాయణమూర్తి, పోలీస్ డి. జి. జి. శ్రీ కళ్యాణరావు ప్రభృతులును, అధికారులు అధికారుల ప్రముఖులును ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానమంత్రికి పరిచయం చేశారు. ప్రధానమంత్రికి పెక్కుమంది పుష్పగుచ్ఛాలు సమర్పించారు. విమానాశ్రయం వద్ద చేసిన జనసమూహాలు ప్రధానమంత్రికి జేజేలు పలికారు.

ముఖ్యమంత్రి, నీటిపారుదలమంత్రి వెంటరాగా ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి టాపులేని జీపులో నాగార్జునసాగర్ డాముపద్దకు వెళ్లారు. అక్కడ డాము నిర్మాణంలో నిమగ్నమైన వేలాది కార్మికులను ప్రధానమంత్రి చూశారు. తర్వాత ఆయన కుడికాల్వ పనిని చూశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనా వేసిన 139 కోట్ల రూపాయలలో 1965 డిసెంబర్ వరకు డామునకు, కాల్వలకు 90 కోట్ల రూపాయలఖర్చు వ్యయపరచినట్లు ప్రధానమంత్రికి తెలియజేయబడినది. రాయ,కాంక్రీటు పని 84 శాతం పూర్తయింది. మట్టిపని64 శాతం పూర్తయింది. కాల్వ గట్లు డాము 574 అడుగుల ఎత్తువరకు నిర్మాణం జరిగింది. చివరకు డాము 605 అడుగుల ఎత్తు నిర్మిస్తారు. కుడి కాల్వ మొదటి 57 మైళ్లలో త్రవ్వకం పని సాగుతోంది. ఎడమ కాల్వమొదటి 75 మైళ్లలో త్రవ్వకం పని సాగుతోంది.

నాగార్జునసాగర్ సిబ్బంది రక్షణనిధికి 1,07,862 రూపాయిలు 92 పైసలు సమర్పించారు. బంగారం బాండ్లలో 1,05,835.35 గ్రాముల బంగారం పెట్టుబడి పెట్టారు. విమానాశ్రయంనుంచి విజయపురికు పశ్చిమ ఏడుమైళ్ల మార్గం పొడవునా కార్మికులు ప్రధానమంత్రికి జయజయనినాదాలు చేశారు.

ప్రధానమంత్రికి హైదరాబాద్‌లో విడ్కోలు

హైదరాబాదు, డిసెంబర్ 12 : ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఒకరోజు ఇక్కడ గడిపిన అనంతరం నేటి ఉదయం బయలుదేరి విమానంలో నాగార్జునసాగర్‌కు వెళ్లారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రధానమంత్రితో వెంట ఉన్నారు.

ప్రధానమంత్రి శ్రీ శాస్త్రికి బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రమంత్రులు, నగర మేయర్, న్యాయమూర్తులు, పెక్కుమంది అధికారులు వీడ్కోలు ఇచ్చారు.

ఆస్ట్రేలియా సరిహద్దుల్లో పాక్ కాల్పులు

ఢిల్లీ, డిసెంబరు 11; ఆస్ట్రేలియా సరిహద్దులోని సర్కారీలో ప్రాంతంపై పాకిస్తాన్ సైనికులు ఫిరంగి కాల్పులు జరుపుతున్నాయి.

సుకర్నో ప్రకటన

జకర్తా, డిసెంబర్ 11: ఇండోనేషియా నుంచి కమ్యూనిజాన్ని తొలగించివేస్తే ఈ ఇండోనేషియాయే ఉండదు అని అధ్యక్షుడు సుకర్నో నేడన్నారు.

ఏడు కోట్ల ఆహారధాన్యాల సమీకరణ

కలకత్తా, డిసెంబరు 11—[illegible] ఆహారధాన్యాలు, బంగారం, కిరోసిన్ [illegible] ఆహారధాన్యాలు [illegible] ఏడు కోట్ల [illegible] ఆహారధాన్యాలు [illegible] ఆహారధాన్యాలు [illegible] ఆహారధాన్యాలు

ట్రాక్టరు అమ్మకము

1963 మోడల్ నెగెటివ్ 1035 డీజిల్ ట్రాక్టర్ 3 సిలిండర్—3 లీటర్ టేపింగ్ ప్రెయిజర్ లోన్ సౌకర్యముతో అమ్మబడును. మరిన్ని వివరాలకు A.M.Chitambaram Chettiar Sons, PostBoxNo. 11, Nagapattinam - Madras State.

నేషనల్ ట్రాన్సిస్టర్

[illegible] జనాన్ తియోరి [illegible] గ్యారంటీ. [illegible] ఆంధ్రపత్రిక. 3 సం. గ్యారంటీ. ధరలు TR 45 వెం: రు. 68. ఎ. పి. ఛార్జీలు రు. 6/- కెపెర్ కేసు రు. 7/-. INDOJAP ARTS (APM-68) Phapala——Aligarh

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు

ఆర్. శంకరనారాయణన్, B.A;BL

ప్రసిద్ధ సిద్ధవైద్యులు చర్మవ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర, తెల్ల మచ్చలు, చిడుము, సవాయి వగైరా వ్యాధులుగలవారు: సిరివి సంప్రదించి ఔషధములు పుచ్చుకొనండి.

చీరాల: 13 డిసెంబరు: ఉదిపి లాడ్జి; తెనాలి: 14వ డిసెంబరు: రత్నంలాడ్జి; గుంటూరు: 15 డిసెంబరు: ఉడిపి శ్రీకృష్ణ భవన్, రైల్వేస్టేషన్ రోడ్; విజయవాడ: 16 & 17 డిసెంబరు: [illegible] కవి, సామరంగం చౌక్; ధీనవరం: 1[illegible] డిసెంబరు: వణ్ణుగా నివాస్ హోటల్.

ANANDA VAIDYASALAI, PALNI (S.I.)

జ్ఞాపకంవుంచుకోండి!

నేటి రాత్రికే ఉపవాసం

ఆహారం విదేశ ద్రవ్యమారకం అదాచేయండి

SHBI-RF-85 TEL

హైదరాబాద్ నగరవిశిష్టత

ప్రధాని శాస్త్రి ప్రశంస

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12: హైదరాబాద్ ఉత్తర దక్షిణ భారత దేశాలకు అనుసంధానకరమని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న అభివర్ణించారు. గవర్నరు అయిన [illegible] పూర్వపు ఉపరాష్ట్రపతి [illegible] తెలియజేశారు.

నిన్న సాయంత్రం ఫతేమైదాన్‌లో జరిగిన బహిరంగ సభలో హిందీలో మాట్లాడుతూ, ప్రధాని మంత్రి పై విధంగా పేర్కొన్నారు. ఫతేమైదాన్ ప్రజాబాహుళ్యంతో క్రిక్కిరిసి పోయింది. ప్రధాని మంత్రి తన సభలో ప్రసంగించడానికి లేగానే జనసందోహం "శాస్త్రి జిందాబాద్" అని దిక్కులు పిక్కటిల్లేటట్లు జయధ్వానాలు చేశారు.

హైదరాబాద్ మహిళాభివృద్ధి, రాజకీయ ప్రాముఖ్యం కల నగరమని ప్రధాన మంత్రి అన్నారు. ఇక్కడ మత ప్రమక్తి లేని లౌకికవాదం ప్రాతుపోయిందని శ్రీ శాస్త్రి వివరించారు. పట్టణమే గాక, తాను ఎప్పుడు హైదరాబాద్ వచ్చినా ప్రజల నుద్దేశించి హిందీలో మాట్లాడాలని అభిలషిస్తానని, మద్రాసులో ఇంగ్లీషులో ప్రసంగించడం వినా గత్యంతరం లేదని ఆయన పేర్కొన్నారు.

—:o:—

భారత్ శాంతి మార్గమే అనుసరిస్తుంది

అయూబ్‌కు శాస్త్రి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 11: భారత దేశం ఎల్లప్పుడు శాంతి కోసమే పాటుపడుతోందని, భవిష్యత్తులో కూడా వివాదాలను శాంతియుతంగానే పరిష్కరించుకోగలదనికి ప్రయత్నించగలదని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ చెప్పారు.

"అందువల్లనే కొందరు వ్యతిరేకం చేస్తున్నటికి కడ్ వివాదాన్ని మంతనాలద్వారా పరిష్కరించుకోవాలని నేను భావించాను. భారత, పాకిస్తాన్ దేశాల మధ్యగల వివాదాల నన్నిటిని శాంతియుత సమాలోచనల ద్వారా పరిష్కరించుకొనవచ్చునని ఆధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌కు నేను లండన్‌లో చెప్పాను. అయితే పాకిస్తాన్ బల ప్రయోగానికి పాల్పడింది. మనం మన సర్వ సత్తాక ప్రతిపత్తిని, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనేందుకు పోరాడవలసి వచ్చింది" అని ప్రధానమంత్రి వివరించారు.

లుతు పురుల్లా ప్రాచ్య పరిశోధనా సంస్థ కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ఈ భావాలను వ్యక్తం చేశారు. కార్యక్రమం నేటి మధ్యాహ్నం రాజభవన్‌లో ఏర్పాటు అయింది. సంస్థ ప్రచురించిన రెండు పరిశోధన గ్రంథాలను ప్రధానమంత్రి ఆవిష్కరించారు.

భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ యూనెస్కో 7వ జనరల్ కాన్ఫరెన్సులో ఆసియా ఉపప్రాంతపు పాలకమండలి సమావేశాన్ని ప్రారంభించారు. చిత్రంలో పంక్తి ప్రధాన కార్యదర్శి శ్రీ ఇషిరోహోషినా (ఎడమవైపు చివర), అధ్యక్షుడు శ్రీ ప్యూలోషనురాబంద తాయ్‌లాండు (కుడినుంచి రెండవవారు) భారతమంత్రులు మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్‌లను చూడవచ్చు.

బంగారం బాండ్లకు దేవాలయాల పెట్టుబడి

హైదరాబాద్‌లో ప్రధాన మంత్రికి 1 న్నర లక్షల గ్రాముల బంగారం సమర్పణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 12:

బంగారం బాండ్లలో పెట్టుబడి పెట్టేందుకుగాను, రాష్ట్రంలోని వివిధ దేవాలయాల పక్షాన, నిన్న ఇక్కడ రాజభవన్‌లో ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి 150 వేల గ్రాముల బంగారం సమర్పించబడినది.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు పెట్టుబడి పెట్టిన 125 వేల గ్రాముల బంగారం కూడా ఇందులో చేరి వుంది.

బంగారం బాండ్లలో పెట్టుబడి పెట్టేందుకు పలువురు వ్యక్తులు కూడా ప్రధాన మంత్రికి బంగారం సమర్పించారు.

పుష్పగిరి పీఠాధిపతి అభినవ పొద్దండ విద్యావృషింహ భారతి స్వాములవారు నిన్న సాయంత్రం రాజభవన్‌కు స్వయంగా వచ్చి, తమ పీఠానికి చెందిన 2800 గ్రాముల బంగారాన్ని బంగారు బాండ్లలో పెట్టుబడికి ప్రధాని శ్రీ శాస్త్రికి సమర్పించారు. బంగారాన్ని అందజేస్తూ ఆశీర్వదించారు. ప్రధానికి మంత్రాక్షతలు ప్రసాదం అందజేశారు.

38000 కాసులు

427000 గ్రాముల బంగారం బాండ్లకు నైజాంచే సమర్పణ

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 11: 427000 గ్రాములమేరకు బంగారు కాసులను (అర్ధ పీసులు) నైజాంవారు బంగారు బాండ్లకు మదుపు పెట్టనున్నట్లు ఆయన ప్రధాన మంత్రి శాస్త్రి హైదరాబాద్ వచ్చిన సందర్భంలో ఒక లేఖ ద్వారా తెలియజేశారు.

నైజాం నవాబు ఆర్థిక వ్యవహారాల సంబంధాలు శ్రీ తారాపోర్‌వాలా ప్రధానికి ఈ లేఖను అందజేశారు.

ఈ బంగారు కాసుల మొత్తం సంఖ్యలో 38000 ఉంటాయి.

ఇందులో 15 వేలకాసులవారా చాలా అపురూపమైనవి ఉన్నాయి. చాలా పాతవి, మూడుశతాబ్దాల క్రితానివి కూడా ఉన్నాయి. కనీసం 55 లక్షల రూపాయల విలువ ఉంటాయి.

ప్రధానమంత్రి కోర్కె మేరకే ఈ నిర్ణయం నైజాం తీసుకున్నారని శ్రీ తారాపోర్‌వాలా చెప్పారు. ఈ విధంగా చేయడం వల్ల నైజాం తమ బంగారు కాసులను తరతరాలుగా వస్తున్నవాటిని యిచ్చేసినట్లే. అంతేగాక యింతకన్నా ఏ వ్యక్తీ దేశంలో యింత ఎక్కువ బంగారం బాండ్లకు యివ్వలేదు. ఈ కాసులను ఏ దేనా ఒక హైదరాబాద్ బ్యాంకుకు బాండ్లగా మార్చే నిమిత్తం పంపుతారు.

పరిశ్రమ విస్తరణ దృష్ట్యానే సిమెంట్ పైకంట్రోలు తొలగింపు

లోక్‌సభలో టి. ఎన్. సింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: ఇప్పటి నెల నుంచి అమలులోకి రాగల సిమెంటు ధర పెరుగుదల కేవలం పరిశ్రమ విస్తరణలో వినియోగపడుతుందని పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

ఇక ఏణ్ణర్థంలోగా సిమెంటు కొరత తీరగలదన్న తమ గట్టి విశ్వాసాన్ని మంత్రి వెల్లడించారు. కంట్రోలు తొలగింపువల్ల పరిస్థితి బాగా మెరుగయ్యేట్లు చూడాలని తాము ఉత్పత్తిదారులకు చెప్పామని ఇందులకు ఒక ఏడాది గడువు కూడా ఇచ్చామని, వారు తమ మాట నిలబెట్టుకోలేకపోతే ఇకసిమెంటుపంపిణీ స్వతంత్రంగా ప్రయివేటు రంగం ఆధీనం నుంచి తప్పించబడుతుందని కూడా స్పష్టం చేశారు.

కంట్రోలు తొలగింపుపై శ్రీయుతులు ఎన్. ఎం. బెనర్జీ, ఎన్. ఎస్. మిశ్రా వివర్శించారు. చర్చకు మంత్రి జవాబిస్తూ ఇంకా ఇలా అన్నారు;

"ప్రతి ఉత్పత్తిదారు పెరిగిన ధర నుంచి నికరంగా వచ్చే ఆదాయాన్ని వేరేఖాతాలో వేయాలి. దానిని విస్తరణ ఖర్చులకే వినియోగించాలి. సిమెంటు పంపిణీలో ప్రభుత్వవాణిజ్య సంస్థకు సంబంధం ఉండదు. క్రొత్త పద్ధతి నిజయినంతమేయినా విఫలమయినా పరిశ్రమకే ఆ బాధ్యత వదిలివేస్తున్నాం. కంట్రోలు తొలగింపు నిర్ణయానికి సౌకర్యం, లేక పారిశ్రామిక విధానంవంటి ప్రాతిపదిక సూత్రాలతో ఎంత మాత్రం సంబంధంలేదు.

"ధర పెంచేముందు అన్నీ జాగ్రత్తగానే ఆలోచించాలి. పరిశ్రమకు కనీసం 12 శాతం ప్రతిఫలమయినా వుండాలి. ఆ పైన వ్యయమయిన మిగులు కనుపించాలి. అది ఇతర అవసరాలకు అనగా డివిడెండ్ చెల్లింపుల పెచ్చింపు వగయిరాలకు వినియోగం కారాదు.

"పంపిణీ ఏర్పాట్లు చేయుటే ముందు సభ్యులను సంప్రతిస్తాను".

—:o:—

మూడు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో ప్రధాని చర్చ

అహ్మదాబాద్, డిసెంబర్ 12: ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఈ నెల 14వ తేదీన ఢిల్లీలో గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో, ఆయా రాష్ట్రాలలోని ఆహార పరిస్థితిని గురించి చర్చలు జరుపుతారు.

అణ్వాస్త్రదాడినుంచి రక్షణ:

విబంధరాజ్యాలకు సమిష్టి హామీ: బ్రిటిష్ మంత్రి వ్యాఖ్య

భారత్‌తో చర్చలకు త్వరలో ఛాల్‌ఫంట్ రాక

టోకియో, డిసెంబరు 11: అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం సులభసాధ్యం కాకపోతే అణ్వస్త్రాలు పొందిపుందని రాజ్యాలకు, ముఖ్యంగా భారత్‌వంటి విబంధరాజ్యాల భద్రతకు ఒక విధమైన హామీ యివ్వడం, ఏర్పాటు చెయ్యడం ఆవశ్యకమని బ్రిటిష్ ప్రభుత్వంతో నిరాయుధీకరణ శాఖమంత్రి శ్రీ ఛాల్‌ఫంట్ నేడిక్కడ విలేకరులగోష్ఠిలో పేర్కొన్నారు.

నిరాయుధీకరణ, అణ్వస్త్రవ్యాప్తి నిరోధం వంటి ముఖ్యసమస్యలపై భారతప్రభుత్వంతో సంప్రతించేందుకు తాను త్వరలో భారత్ వెడుతున్నానని శ్రీ ఛాల్‌ఫంట్ వెల్లడించారు.

అణ్వస్త్రాలు పొందిపుండని భారత్‌వంటి రాజ్యాలను అణ్వస్త్రాలు ఉత్పత్తిచెయ్యవలదూ అంటే అణ్వస్త్ర దాడినుంచి రక్షణకు హామీలను అని కోరడం సమంజసమన్నారు. పాశ్చాత్య రాజ్యకూటమివైపు మొగ్గి వున్న జపాన్‌కు అటువంటి హామీలు యివ్వవచ్చు కాని భారత్‌వంటి విబంధ రాజ్యాలకు విడిగా హామీ యివ్వజాలమన్నారు. అట్టి హామీ యిస్తే నాటి విబంధరక్షణం కళంకమవుతుందన్నారు. అందుచేత విబంధ రాజ్యాలకు ఉమ్మడిగా రక్షణ హామీ యివ్వవలసి ఉంటుందన్నారు. ఇటువంటి సమిష్టి రక్షణలో పాల్గొనేందుకు రష్యా అంగీకరించడంలేదు. కాబట్టి అది వేరొకసమస్యగా పరిణమించిందని చెప్పారు.

ఈ పరిస్థితులతో అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒక సమస్యగాను, అణ్వస్త్రరహిత రాజ్యాల రక్షణ ఒక సమస్యగాను పరిశీలించాలన్నారు.

చైనా మరి పదిహేనేళ్ళతో కాని నిజమైన అణ్వస్త్ర రాజ్యం కాజాలదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. చైనా పాల్గొనకపోతే అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక చట్టం ఫలప్రదం కాజాలదన్న వాదనతో ఆయన ఏకీభవించలేదు.

గాంధి ఆస్పత్రి సిబ్బంది వితరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12: గాంధి ఆస్పత్రి సిబ్బంది పక్షాన డాక్టర్ కె. భూషణరావు నిన్న ఇక్కడ రాజభవన్‌లో ప్రధాన మంత్రిని కలుసుకొని 5 ఉషా కుట్టుమిషనులు విరాళంగా సమర్పించారు. మరణించిన జవాన్ల సతీమణులకు ఈ మిషనులు అందజేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రధానికి హైదరాబాద్ కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11—నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ యర్రం సత్యన్నారాయణ నేడు ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని రాజభవన్‌లో చూశారు. 'ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతలో నగరంలో, అఖిలభారత కాంగ్రెసు పంథం అడుగు జాడల్లో కొన్ని నిర్మాణాత్మకపు కార్యక్రమాలు చేస్తున్నాము"నని ప్రధానికి ఆయన నివేదించారు.

ఒక నివేదికను సమర్పిస్తూ ఆయన ప్రధానికి హైదరాబాద్ నగరప్రాముఖ్యం దృష్ట్యా "ఎ" తరగతి నగరంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

మురికి వాడల నిర్మూలనం పట్ల అత్యంత శీఘ్రగతి చర్యలు తీసుకోకపోతే ఆ సమస్య ప్రబలమవుతుందని ఆ విజ్ఞప్తి పత్రంలో నివేదించారు.

కంటోన్‌మెంట్ ప్రాంతాల హోదాను అప్‌గ్రేడ్‌చేయాలని, హైదరాబాద్ మహా నగరం కేంద్రం స్వావలంబన అనువైనదనీ ఆ నివేదికలో కోరడం జరిగింది.

శాంతి, సామరస్యాలే హిందూమతం ఆదర్శాలు

ప్రపంచ హిందూమహాసభలో రాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: శాంతిసామరస్యాలతో జీవించే విధానాన్ని ప్రపంచానికి చాటేమార్గమవుతుందని రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నేడిక్కడ పేర్కొన్నారు.

హిందూమతంలో అనేక శతాబ్దాలుగావున్న అసంగతమైన, అసంబద్ధమైన పద్ధతులను తొలగించవలసిన అగత్యం కూడా ఉన్నదని రాష్ట్రపతి రాధాకృష్ణన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. అవి మతంలో చొచ్చుకొని వచ్చినట్టివన్నారు.

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ హిందూ మహాసభలో డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ, మత ప్రధాన అక్షయలను ప్రజలు తు. చ. తప్పకుండా పాటించాలని, అప్రధాన మైన వాటి గురించి పట్టించుకోవలసిన పరం లేదని హితవు చెప్పారు.

ద్వారకాపీఠం శ్రీ శంకరాచార్యులవారు మహాసభకు అధ్యక్షత వహించారు. హిందూమతం విశిష్టత వైవిధ్యంలో ఏకత్వమని శంకరాచార్యులవారు తమ ప్రబోధంలో పేర్కొన్నారు. పొరుగు రాజ్యాలనుంచి ప్రమాదం పొంచివున్న ఈ సమయంలో భారతజాతంతో ఐక్యత ఇతోధికముగ ఇనుమడించవలెనన్నారు.

నిన్న ప్రారంభమైన ఈ మహాసభ నాలుగు రోజులపాటు జరుగుతుంది. హిందూ, బౌద్ధ, జైన సిక్కుమత ప్రతినిధులు, టిబెటన్‌లు మహాసభకు హాజరైనారు. నేపాల్, మలేసియా, కంబోడియా, లావోస్, వియత్నాం, దక్షిణాఫ్రికా, థాయ్‌లాండ్, బర్మా, మారిషస్‌నుంచి వీరు వచ్చారు.

మలేసియా ప్రతినిధివర్గంవారు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని నేడు కలుసుకొని భారత్‌పట్ల మలేసియా సహృద్భావం చిరకాలం ఉంటుందని అభయమిచ్చారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 12: ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ నెల 13 వ తేదీన ఉదయం 6 గంటలకు విశాఖపట్నం నుంచి ప్రధానమంత్రి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెడతారు. 14 వ తేదీన ఢిల్లీలో ఆహార మహాసభలో పాల్గొంటారు. 15 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి తిరిగి ఈనెల 16 వ తేదీన బయలుదేరి తాడేపల్లిగూడెంవెడతారు. 18 వ ధవళేశ్వరం, రాజానగరం, జగ్గంపేట, కత్తిపూడి, అన్నవరం, తుని సర్యటిస్తారు. మరునాడు విశాఖపట్నంలో రాణి చంద్రమణి దేవి భాలబాల అస్పత్రికి ప్రారంభోత్సవం చేస్తారు. తర్వాత రజస్థలం, చీపురుపల్లి, బొబ్బిలి పర్యటిస్తారు.

డిసెంబర్ 20వ తేదీన ఆయన సాలూరు, పార్వతీపురం, కుప్పం, పాలకొండ, శ్రీకాకుళం లోను, 21 వతేదీన సర్వకోట, సిక్కోలు, కాశీబుగ్గ, మందస, సోంపేట, ఇచ్ఛాపురంమీదుగా బరంపురం, కొమ్మూరు పర్యటిస్తారు. 22 వ గజపతినగరం, డొంకాడ, భోగాపురం, చిట్టివలస, విజయనగరం పర్యటిస్తారు.

23 వ తేదీన పద్మనగరం, అక్కవరపుకోట, పెందుర్తి, విశాఖపట్నం, కొప్పెర, యలమంచిలి, కాశింకోట, చోడవరం పర్యటిస్తారు. 24వ తేదీ ఉదయానికి విజయవాడ వస్తారు. అక్కడ భారత ఉపరాష్ట్రపతిని కలుసుకుంటారు.

—:o:—

ఖార్టూమ్, డిసెంబరు 10: సూడాన్ రాజ్యాంగ సభ నిన్నరాత్రి, సూడాన్ కమ్యూనిస్టు పార్టీని నిషేధిస్తూ, అత్యధిక మెజారిటీతో ఒక శాసనం ఆమోదించింది.

స్వాగతము! సుస్వాగతము!!

జయంమనదే!!

జై జవాన్, జై కిసాన్, విజయం మనదే అంటూ విశాలాంధ్రావని అంతటా విజయ శంఖం పూరిస్తూ లక్షలాది ప్రజలనుండి లక్షలు లక్షలు సేకరించి, తమ దేశభక్తిని నిరూపించుకొని, విజయయాత్ర ముగించుకొని విజయుడై

శ్రీ యన్. టి. రామారావుగారు

వారి బృందముతో మద్రాసు రానున్న శుభసమయమున

యిదే మా సుస్వాగతం!!

రవీంద్రా ఆర్ట్ ప్రొడక్షన్స్, మద్రాసు-17

జయం మనదే!

ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో, లక్షలు విలువచేసే తమ అమూల్య కాలాన్ని కూడ గణింపక, అధిక శ్రమ కోర్చి, అనేక అవరోధముల నధిగమించి, తోటి కళాకారులతో ఆంధ్రప్రదేశ్‌లో 21 దినములు పర్యటించి, అతి సామాన్య ప్రజలకు గూడ అందుబాటుగా, వారి సమక్షములో వారి కర్తవ్యాన్ని ప్రబోధించుచూ, ప్రజల సుతీవ్రపరచి, వినోద ప్రదర్శనలద్వారాను, పురవీధులలో యాచనద్వారాను, అమితోత్సాహముతో, ఉద్వేగముతో లక్షలాది ధనాన్ని సేకరించి, విజయోత్సాహముతో నేడు తిరిగి వస్తున్న, అవత్సిమయములలో అదుకొన్న "అభినవ రాముడు — తారక రాముడు" అని ప్రజావాహినియొక్క ప్రేమాభిమానములు మూటగొన్న నట భాస్కరుడు — ప్రబోధ వీరుడు

శ్రీ యన్. టి. రామారావు

గారికి, వారి తోటి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, వారి జైత్రయాత్రలో పూర్తి సహాయ సహకారమిచ్చిన ప్రొడ్యూసర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు, యావదాంధ్ర ప్రజానీకానికి యివే మా

—: హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలు :—

విజయా పిక్చర్స్,

విజయవాడ — గుంటకల్

శభాష్! రాముడు ఇంకొక ఆవుని కొన్నాడు

ఇది ధనము యొక్క సద్వినియోగము!

రాముడు సస్య సమృద్ధితో వృద్ధిలోకి వచ్చుచున్న ఒక వ్యవసాయ దారుడు. ఆతడు తన ధనమును సద్వినియోగము చేస్తున్నాడు. ఆతడు తన పొలములో ఎల్లప్పుడు ఉత్తమ రకమైన విత్తనములనే నాటు తున్నాడు. వైజ్ఞానిక పద్ధతిలో పంటలను మార్చుచున్నాడు. నీటి పాటుదల సదుపాయములను పూర్తిగా ఉపయోగించుకొని లాభమును పొందు తున్నాడు. ఇంతే గాక, ఆతడు తన భూమిని సారవంతముగా చేసికొనుటకు ఎల్లప్పుడు సమతూక మిశ్రమములో రాలీస్ వారిచే తయారు చేయబడ్డ ఎరువులను వాడతాడు. టాటా ఫైసన్ క్రిమి సంహారిణులు పంటలను సురక్షితముగా నుంచును. ఈ రెండు వస్తువులు ఎంతో సులభముగా లభించును. వీటిని వాడుట వలన ఎక్కువ మరియు మంచి పంట లభించును.

TATA FISON RALLIS TREE BRAND FERTILIZERS AND PESTICIDES ఫెర్టిలైజర్‌లు మరియు క్రిమి సంహారిణులతో సమృద్ధి!

SHBI-RF-85 TEL

ఇప్పుడు? పెప్స్ తీసుకోండి!

పెప్స్ శీఘ్రముగా నివారణ నొసగును.

PEPS for COUGHS COLDS SORE THROAT BRONCHITIS

డిస్ట్రిబ్యూటర్లు పెప్స్ వివోద్ అండ్ కంపెనీ బి. బి. నెం. 148, హైదరాబాద్—12.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar. Vijayawada-3, Editor; S. Sambhu Prasad. phone: Vijayawada 2667, 2660.